నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

ఐలమ్మ ఉత్సవ కమిటీ వైస్‌చైర్మన్‌గా దామోదర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా 17వ డివిజన్ గాడేపల్లి గ్రామానికి చెందిన కత్తెరపల్లి దామోదర్ నియమితులయ్యారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల(చాకలి) ఐలమ్మ 128వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలోజయంతి ఉత్సవ కమిటీని ప్రకటించారు. కేయూలో తెలంగాణ రజకవిద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఖిలా వరంగల్ మండలం గాడేపల్లి గ్రామానికి చెందిన దామోదర్ వైస్‌చైర్మన్‌గా నియామితులయ్యారు. ఈసందర్భంగా కత్తెరపల్లి దామోదర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం, అక్కరాజు శ్రీనివాస్‌లకు కతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం (నేడు) రవీంద్ర భారతిలో జరిగే ఐలమ్మ జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యూజీ ఆయూష్ వైద్యకోర్సుల్లో సీట్లకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-మట్టెవాడ

యూజీ ఆయుష్ వైద్య కోర్సులో ప్రవేశాలకు కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం సోమవారం ప్రకటన జారీ చేసింది . ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో బీఏఎంఎస్ , బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్ , బీఎన్ వైఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు కోరుతూ యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. నీట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ ఉదయం 8 గంటల నుండి వచ్చే నెల 2వ తేదీ రాత్రి 8 గంటల వరకు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు సూచించారు. నిర్దేశిత ధరఖాస్తు పూర్తి చేయడంతో పాటు అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రవేశాలకు సంబంధించి అర్హత ఇతర సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ www.knruhs.telangana.gov.in లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు ప్రకటనలో తెలిపారు.

వర్ధన్నపేట కాంగ్రెస్‌లో పోటాపోటీగా ప్రచారం

టికెట్ నాదంటే... నాదే.. ఆశావహుల ధీమా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నలుగురు అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పార్టీ టికెట్ ఖరారు కాకముందే ఇద్దరునేతలు వాల్‌పోస్టర్లు, ప్రచార రథాలను ఏర్పాటు చేసి సమావేశాలను నిర్వహిస్తూ పోటాపోటీ ప్రచారం చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈనెలాఖరులోపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తుందని ప్రచారం జరుగుతున్నా, అక్టోబర్ మొదటి వారంలో తొలి జాబితాను ప్రకటించే అవకాశమున్నట్లు భావిస్తున్నారు. పార్టీ టికెట్ నాదంటే నాదేనన్న ధీమాను ఆశావహులు వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించాలంటే పార్టీ బలమే కాకుండా ఆర్థికంగా కూడా బలమైన అభ్యర్థి రావాలని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. దీంతోముందునుండి పార్టీలో వున్న నేతలు కాకుండా ఇటీవలికాలంలో పార్టీలో చేరిన ఇద్దరు నేతలపై పార్టీ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే పార్టీని అంటిపెట్టుకొని పనిచేసిన నేతలకే పార్టీ టికెట్ ఇవ్వాలని పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా పార్టీ టికెట్‌ను త్వరితగతిన ఖరారు చేస్తే ప్రచారం ప్రారంభించి విజయం దిశగా అడుగులు వేయవచ్చని కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గం 2009లో ఎస్సీలకు కేటాయించారు. ఇప్పటివరకు జరిగిన మూడు ఎన్నికల్లో ఈనియోజకవర్గం నుండి ఒకసారి కాంగ్రెస్, రెండుసార్లు టీఆర్ఎస్ విజయం సాధించింది. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ భారీ మెజార్టీని సాధిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థిని రంగంలోకి దించడానికి పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తుంది. వర్ధన్నపేట నియోజకవర్గం గత రెండు ఎన్నికల నుండి బీఆర్ఎస్‌కు భారీమెజార్టీనిస్తున్న నియోజకవర్గం. ఈ నియో జకవర్గంలో బీఆర్ఎస్‌ను ఓడించాలంటే పా ర్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే కాకుండా, బీఆర్ఎస్






అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యేను ఎదుర్కొనే సత్తావున్న నేతను ఎంపిక చేయాల్సి వుంది. ఈ క్రమంలో టీపీసీసీ నాయకత్వం వర్ధన్నపేట నియోజకవర్గం అభ్యర్థిత్వం విషయంలో తీవ్ర కసరత్తు చేస్తుంది. ఈ కసరత్తును త్వరితగతిన పూర్తి చేసి వెంటనే అభ్యర్థిని ప్రకటిస్తేనే విజయం సాధించడం సులువవుతుందని సీనియర్ కాంగ్రెస్‌నేతలు భావిస్తున్నారు. అభ్యర్థిత్వం ప్రకటనలో జాప్యం జరిగితే ప్రచారానికి తగిన సమయముండకపోవడం అధికారపార్టీకి కలిసివస్తుందంటున్నారు. 1957లో వర్ధన్నపేట నియోజకవర్గం ఏర్పడగా 2004 వర కు ఈ నియోజకవర్గం జనరల్ కేటగిరిలోనే వుంది. 2009లో ఎస్సీలకు కేటాయించారు. 1994-2004 వరకు టిడిపి అభ్యర్థిగా పోటీ చే సిన నేటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వరుసగా ఎమ్మెల్యే గా విజయం సాధిస్తూ వచ్చారు. ఈ నియోజకవర్గం ఎస్సీలకు కేటాయించడంతో 'ఎర్రబెల్లి' పాలకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేయడం ప్రారంభించారు. ఈ నియోజకవర్గంలో రెండుసార్లు 1985, 1989లలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. 1962, 1972లలో టి.పురుషోత్తమరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారు. 1983లో మాచర్ల జగన్నాథం జనతాపార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొండేటి శ్రీధర్‌ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ 86,349 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా మళ్లీ రంగంలోకి దిగిన అరూరి రమేష్ 99,230 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని సిట్టింగ్‌ఎమ్మెల్యే భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడించాలని టీపీసీసీ బలమైన అభ్యర్థి కోసం అన్వేషిస్తుంది. అన్నివిధాలుగా బలమైన అభ్యర్థిని రంగంలోకి దించి బీఆర్ఎస్ కోటకు బీటలు వారేలా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది.

క్షేత్రస్థాయిలో ప్రచారం షురూ..

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని ప్రకటించకున్నా, ఇప్పటికే పార్టీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం మొదలు పెట్టారు. వర్ధన్నపేట కాంగ్రెస్ టికెట్ కోసం నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నమిండ్లశ్రీనివాస్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ పోలీసు అధికారి కెఆర్ నాగరాజు, జన్ను పరంజ్యోతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. 'నమిండ్ల', 'సిరిసిల్ల' ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో వున్నవారే. తాజాగా మాజీ ఐపిఎస్ అధికారి కేఆర్.నాగరాజు కాంగ్రెస్‌లో చేరారు. విద్యావేత్త జన్నుపరంజ్యోతి ఇటీవలివరకు బీఆర్ఎస్‌లో వున్నారు. వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం విఫల యత్నం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందులో 'నమిండ్ల' సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అనుచరుడిగా పేరుంది. విక్రమార్క తనకు పార్టీ టికెట్ ఇప్పిస్తారన్న ధీమాలో 'నమిండ్ల' వున్నారు. మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యపై గతంలో ఆయన కోడలు, మనుమలు ఆత్మాహుతి చేసుకున్న కేసులో నిందితుడిగా వుండగా, కోర్టులో ఆ కేసుకొట్టివేశారు. దీంతో 'సిరిసిల్ల' మళ్లీ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. వర్ధన్నపేట కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో పార్టీతో వున్న సంబంధాలతో ఆయన నమ్మకంగా వున్నారు.

ఇకపోతే మాజీ పోలీసు అధికారి కె.ఆర్ నాగరాజు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో నేరుగా సంబంధాలు కలిగి వున్నారని తెలుస్తుంది. రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఆయన వర్ధన్నపేట నుండి దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఇప్పటికే నాగరాజు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలను పిలుచుకొని సమావేశాలు నిర్వహిస్తున్నారు. కీలక గ్రామాలను సందర్శిస్తున్నారు. వాల్‌పోస్టర్లతో ప్రచారాన్ని ప్రారంభించారు. ఇకపోతే జన్ను పరంజ్యోతి ప్రచార రథాలను ఏర్పాటు చేసి పార్టీ ప్రకటించిన హామీలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయనారంభించారు. కేఆర్.నాగరాజు, పరంజ్యోతిలు పార్టీ ఇచ్చిన హామీలను గ్రామస్థాయి వరకు ప్రచారం చేయడంలో ముందు న్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని ప్రకటించకున్నా, ఆశావహు లిద్దరు చేస్తున్న ప్రచారంతో కాంగ్రెస్‌లో జోష్ పెరుగుతుంది. పార్టీ అభ్యర్థిని ఖరారు చేస్తే ఉత్సాహంగా పార్టీ శ్రేణులు పనిచేసే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను అనుసరించడమే నిజమైన నివాళి

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎర్రబెల్లి, అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం అన్నితరాలకు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ప్రతీఒక్కరూ అనుసరించడమే నిజమైన నివాళి అనిరాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్‌లు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎర్రబెల్లితో కలిసి ఎమ్మెల్యే అరూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యం నుండి ఎంతో వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తమ అదష్టంగా పేర్కొన్నారు. సమాజంలో అస్పృశ్యతను నివారణ నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తితోనే బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమపథకాలతో ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా దళితుల ఆర్థికాభివద్ధి కోసం దళితబంధు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తైనా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని మన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల జెడ్పీటీసీ సింగులాల్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, అంబేద్కర్‌వాదులు, నాయకులు పాల్గొన్నారు.

నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



మండల కేంద్రంలో అల్లూరి యువజన (మాల) సంఘం ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, జెడ్పీకో-ఆప్షన్ ఎండీ.సర్వర్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, స్థానిక ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, గోనెసంపత్, రంగుకుమార్, అల్లూరి యువజన సంఘం అధ్యక్షులు నాగుల రాజు, నాగుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

చెక్కుల పంపిణీలో మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 2810 మంది రైతులకు పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) కింద మంజూరైన రూ.2,07,40,000లు విలువగల చెక్కులను కల్లెడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలోలేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని ఎకరాకు రూ.10వేల చొప్పున నష్ట పరిహారాన్ని అందిస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్‌అని కొనియాడారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీరందిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలు స్తుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.4.65 లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే రమేష్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, వైస్‌ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్‌లు ఏకాంతం,రతన్‌రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విప్లవోద్యమంలో చిరస్మరణీయులు కామ్రేడ్ చంద్రక్క, ముక్తార్‌పాషా

న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు



నవతెలంగాణ-మట్టెవాడ

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రక్క, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ముక్తార్ పాషాల మూడవ సంస్మరణ సభను వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ ఏరియాలో సోమవారం నిర్వహించారు. కామ్రేడ్ పైలా చంద్రక్కకు ముక్తార్ పాషాలకు నివాళులు అర్పించిన అనంతరం న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ భూమి భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాయుధ పోరాట మార్గమే సరైనదని పార్టీ ఇచ్చిన పిలుపుతో చంద్రక్క సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపి శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నదని అన్నారు. కామ్రేడ్ ముక్తార్ పాషా విద్యార్థి దశ నుండే విప్లవ ప్రజాసంఘాల్లో పనిచేస్తూ ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎదిగాడని సింగరేణి ట్రైల్స్ తదితర పారిశ్రామిక రంగాల్లో విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించాడని ఆయన తెలిపారు. ఆదివాసి పేద ప్రజలను చైతన్యవంతం చేసి, గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమానికి నాయకత్వహించాడని అనేకసార్లు దోపిడి ప్రభుత్వాల నిర్బంధాన్ని శతృదాడులను ఎదుర్కొని విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేశాడని ఆయన తెలిపారు. మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలపై ముఖ్యంగా దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర అధ్యక్షులు బన్న నర్సింగం ఉపాధ్యక్షులు ఎర్ర జయబాబు బండి కుమారస్వామి శంకర్ పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి గంగ్రతి హరిబాబు గద్దల ప్రభాకర్ రాజు శంకర్ లింగం కష్ణ యాకయ్య చంద్రయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇళ్లకు భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని భట్టు తండా-2 గ్రామంలో గహలక్ష్మి పథకం కింద మంజూరైన లబ్దిదారుల ఇండ్లకు సోమవారం ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టు అమ్మి వీరన్న నాయక్, ఉపసర్పంచ్ అసావత్ సరోజన, ఎంపీటీసీ మౌనిక, గ్రామ ఇంచార్జీ లు జీడి గట్టయ్య, గోపగాని రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అసావత్ రవి, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి



నవతెలంగాణ-మట్టెవాడ

ఉద్యోగ సాధనే లక్ష్యంగా లక్షలాది రూపాయలు అప్పులు చేసి కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి పనులుమానేసి నెలల తరబడి కష్టపడి చదివి గ్రూప్-1 రాసాక పరీక్షలను రద్దు చేయడంతో నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఈ వైఫల్యానికి ముమ్మాటికి కారణం ప్రభుత్వమే అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి అన్నారు. హైకోర్టు తీర్పుతో రద్దయిన గ్రూప్-1 పరీక్ష కారణంగా అభ్యర్థులు నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగశాయిపేట ఆర్టిఏ జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30లక్షల మంది ఉద్యోగులు వివిధ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రాలకు వెళ్లి కొన్ని సంవత్సరాలుగా ఒక పూట తింటూ ఒక పూట పస్తులుంటు అగ్గిపెట్టె లాంటి ఇండ్లలో తల దాల్చుకుంటూ రోజుకు 18గంటలపాటు చదివి ఉద్యోగాల సాధనే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలకు పంపిస్తుంటే లక్షల రూపాయలు డొనేషన్లు కట్టి కోచింగ్ తీసుకుని తీరా గ్రూపు-1పరీక్షలు రాసాక రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో గ్రూప్ వన్ పరీక్షలు పేపర్ లీకేజీ కారణంగా రద్దు కాగా మళ్లీ ఈ విధంగా తప్పులు జరగకుండా ఉండాలని సమగ్ర విచారణ జరిపించాలని నిందితులను గుర్తించాలని టి ఎస్ పి ఎస్ సి బోర్డును ప్రక్షాళన జరిపించి పేపర్ లీకేజీ వ్యవహారాలను కేసును సిబిఐకి అప్పగించాలని పెద్దఎత్తున రాష్ట్రంలో డీవైఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలు చేపట్టి టి ఎస్ పి ఎస్ సి ఆఫీస్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించిన కూడా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి పాత పద్ధతిలోనే టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్ అయిన జనార్దన్ రెడ్డి ఆరుగురు సభ్యులతో జూన్ 11న తిరిగి పరీక్షలు కొనసాగించడం జరిగిందన్నారు. అలా నిర్వహించినటువంటి పరీక్షల్లో ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌నందు హాల్ టికెట్ నంబర్లను పొందుపరచకపోవడం, బయోమెట్రిక్ విధానాన్ని అమలు పరచకపోవడం వల్ల మళ్లీ టిఎస్పిఎస్సిలో అవకతవకలు జరిగాయని కొంతమంది అభ్యర్థుల పిటిషన్ మేరకు హైకోర్టు పరీక్షలను రద్దు చేస్తూ తీర్పును వెలువరించడం జరిగిందన్నారు.

వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా నష్ట పరిహారంగా లక్ష రూపాయలు అందించాలని, అదేవిధంగా టిఎస్పిఎస్సి బోర్డును ప్రక్షాళన చేయాలని డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరితో కలిసి ప్రగతి భవన్ ను ముట్టడించే విధంగా డివైఎఫ్ఐ ప్రధాన పాత్ర పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్, సహాయ కార్యదర్శి బొక్క చిరంజీవి, తాత స్వాతి, జిల్లాకమిటీ సభ్యులు గద్దల ప్రశాంత్, వేణు బేతి రాజేష్, ఎండి రజియా, దూడం రాజేష్, వలీ, కొమ్ము నరసింహారాజు, జన్ను ప్రతిభ, ఎండి సమీర్, ఎండి ఫర్హాన, జన్ను విజయకుమార్, ఎండి.రఫిక్, జన్ను ప్రవీణ్, ఎర్ర సునీల్, ప్రదీప్, ఎర్ర విజయ్, గొనపాకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-నెక్కొండ

గణపతి నవరాత్రుల వేడుకల అనంతరం నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా నిర్వాహకులు సహకరించాలని నెక్కొండ సిఐ హతిరామ్ కోరారు. నెక్కొండ ఊర చెరువు వద్ద గణపతి నిమజ్జనం ఏర్పాట్లను సర్పంచ్ యమున రంజిత్ రెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రం, కార్యదర్శి సదానందం తో కలిసి సీఐ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండలపాల నిర్వాహకులు నిమజ్జన వేడుకలకు బయలుదేరి నిర్ణీత సమయంలోపు నిమజ్జనాలను పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులే బాధ్యత తీసుకొని ముందుకు సాగాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఊర చెరువుల వద్ద నిమజ్జన స్థలాలను పరిశీలించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

సైకాలజీలో బరుపాటి గోపికి డాక్టరేట్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఏవీవీ కళాశాలకు చెందిన పీడీ బరుపాటి గోపి సైకాలజీ విభాగంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు.సమ్ ఫ్యాక్టర్స్ రిలేటేడ్ టు ద అకాడమిక్ అచీవ్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ సెక్టార్‌హై స్కూల్అండ్ కాలేజీస్ స్టూటెండ్స్ అనే అంశంపై శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ జి.బాబురావు పర్యవేక్షణలో గోపి పరిశోధన గ్రంథం సమర్పించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్లు సీమ, బాబురావు,ప్రసాద్‌బాబు, సింహచలం, సోమశేఖర్ సోమవారం పీహెచ్‌డీ ప్రదానం చేశారు. నగరానికి చెందిన గోపి ఏవీవీ జూనియర్ కాలేజీలో పీడీగా పనిచేస్తూనే రచయితగా,మోటివేషనల్ స్పీకర్‌గా లక్షలాది మంది యువతకు ప్రేరణ ఉపన్యాసాలు ఇచ్చారు. గోపిని ఏవివి సెక్రెటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ బిజేందర్‌రెడ్డి, స్టాఫ్, డిఐఈఓ మాధవ్‌గోపాల్, డైరెక్టర్ అభినందించారు.

జీవో 142 రద్దు చేయాలని డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలిపెట్టు లాంటి జీవో నెం.142ను రద్దు చేయాలని జీవో 142 రద్దు పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ సభ్యులు బానోతు నెహ్రూ చందుయాదవ్ నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్ ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయం ముందు వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని ధర్నా నిర్వహించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 142 వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు,మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికె ఇబ్బందులు తెస్తుందని ఈ జీవో 142 వెంటనే రద్దు చేయాలని అన్నారు. మానవ వనరుల హేతుబద్దీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడంకోసం చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న క్షేత్రస్థాయిలో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారులనుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని, సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూనాట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 పైచిలుకు పోస్టులను రద్దు చేయడన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దీన్ని వెంటనే రద్దు చేయాలని జీవో రద్దయ్యేవరకు 142 జీవో రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల పారామెడికల్ ఉద్యోగులు, డాక్టర్లు,గజిటెడ్,నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరిని ఐక్యంగా కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. 2023 అక్టోబర్ 5 లోపు జీవోరద్దు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు రేషనలైజేషన్, అంటే వైద్య ఆరోగ్య శాఖ కనీసం 50 ఏళ్ల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తారనుకుంటాము కానీ రాబోవు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ యాకుబ్ పాషా మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో 142జీవో ద్వారా డిప్యూటీ డిఎండిఎం అండ్‌హెచ్ఓ ఆఫీసులను ఎత్తివేయడాన్ని ఖండిస్తూ కొన్ని పోస్టులను అవసరంలేదని రద్దు చేయడం అప్రజాస్వామికమని అందరూ పని చేస్తేనే ఈరోజు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో మూడోస్థానంలో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీచేసిన నర్సరీ ఇలా ప్రకారం ఏ ఒక్కటి సమంజసంగా లేదని డైరెక్టరేట్ లోను అన్ని జిల్లా ల డి ఎం హెచ్ఓ ఆఫీస్‌లలోను పారామెడికల్ ఉద్యోగులనే వారే లేకుండ చేయడమే ధ్యేయంగా పెట్టుకొని చేసినట్లుగ కనిపిస్తుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ గోపాల్ రావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, మాస్ మీడియా అధికారుల అసోసియేషన్‌ప్రసాద్, ఐఎన్టీయూసీ నుండి సోమేశ్వర్, శ్రీకాంత్ రామ్మోహన్, మధుసూదన్ రెడ్డి, మాధవ రెడ్డి, సాంబయ్య, రామేశ్వరి, ప్రేమలత, వరంగల్ డిప్యూటీ డెమోలు అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ మెడికల్ ఫోరం నాయకులు భగవాన్ రెడ్డి, శ్రీనివాస్, లింగమూర్తి, డి పీహెచ్ఎన్ఓ సుశీల, వరంగల్, హనుమకొండ జిల్లాలఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, పీహెచ్ఎంలు, సిహెచ్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

గురువును సన్మానించిన ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్



పుట్ట శకుంతల వెంకటయ్య కుమారుడు ఫాదర్ పుట్ట విజయ్‌ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అభినందించి సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలోని పునీత అంతోని దేవాలయంలో చెన్నైలో ఈనెల 18వతేదీన గురు పట్టాభిషేకం పొందిన పుట్ట విజయ్ తన స్వగ్రా మంలో ఫాదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో తొలి పూజా బలిని సమర్పి ంచారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడి యం శ్రీహరి పాల్గొని తనను పుష్పగుచ్చాలతో, శాలువాలతో సత్క రించి అభినందించి మాట్లాడారు. ఈరోజు నుండి దేవునికి అంకితమైన విజయ్‌కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, వారు మరెన్నో దేవుని దీవెనలు పొంది ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో ఫాదర్ తాటికొండ జోసెఫ్, మాచర్ల నవీన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్, గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, బీఆర్ఎస్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, బొడ్డు సోమ య్య, బొడ్డు కుమార్, చిలుక విన్ను కార్యకర్తలు ప్రజలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌లో 12 గంటల హాక్‌థాన్ విజయవంతం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూని వర్సిటీలో సోమవారం నిర్వహించిన 12 గంటల హాక్‌థాన్ సదస్సు విజయవంతంగా ముగిసింది. ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపరుచుకొని ముందుకు దూసుకుపోవడం, సాఫ్ట్‌వేర్ కోడింగ్ పట్ల ఆసక్తితో నైపుణ్యాలు సాధిం చడం అభినందనీయమని ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ డాక్టర్ దీపక్ గార్గ్ అన్నారు. సీఎస్‌సీ విద్యా ర్థులకు 12 గంటల పాటు నిర్వహించిన హాక్‌థాన్ కార్యక్రమంలో పన్నెండు వందల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం హర్షనీయంగా ఉందని వీసీ తెలిపారు. ఈకార్యక్రమంలో సీఎస్‌సీ హెచ్‌ఓడీ డాక్టర్ శశికళ, డాక్టర్ శివక్రిష్టారెడ్డి, డాక్టర్ అలీ, డాక్టర్ సురేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుగ్యాల రమేష్ పై చర్య తీసుకొని నా భూమి నాకు ఇప్పించండి

ఏసీపీ, సీఐకి మొరపెట్టుకున్న తనుగుల రామానుజం

నవతెలంగాణ-ఆత్మకూర్



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితులకు పంచిన సర్వే నెంబర్ 97 లో 20 గుంటల భూమిని అప్పు కింద భయభ్రాంతులకు గురిచేసి దుగ్యాల రమేష్ రాయించు కున్నారని ఏసీపీ కిషోర్ కుమార్,సీఐ సిఐ రవిరాజు కు తనుగుల రామానుజం ఫిర్యాదు చేశాడు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రాన్ని చెందిన బాధితుడు తనుగుల రామానుజం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . 2010లో దుగ్యాల రమేష్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ అతని వద్ద అప్పుగా రూపాయలు 1,75,000 తీసుకున్నానన్నారు. నేను ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నా ఆర్థిక పరిస్థితి బాగా లేకపో వడంతో ఇచ్చిన డబ్బులకు కొంతకాలం ఆగాలని ఎంత బ్రతిమిలాడిన కూడా వినకుండా నన్ను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా స్టాంప్ పేపర్ మీద ప్రభుత్వం ఇచ్చిన 20 గుంటలు రాయించుకొని అందులో పందులను పెంచు కుంటున్నారు. నాకు చదువు రాదు నాకు ఎవరు సహకరించకపోవడంతో భయ పడి స్టాంపు పేపర్ పై సంతకం పెట్టానని అతని అప్పు చెల్లిస్తాను మీరైనా నా భూమి ఇప్పించి నాకు న్యాయం చేయండి అని ఏసీపీ, సీఐ ని వేడు కున్నారు. పందుల గుడిసెను మొత్తం తొలగించి నా భూమి నాకు ఇప్పించాలని ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవి రాజు ను ను వేడుకున్నారు. నేను దళితునని చిన్న చూపు చూస్తున్న దుగ్యాల రమేష్ పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

మత్స్యశాఖ సహకార సంఘాల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా మత్స్య అధికారి విజయభారతిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ మేరకు హనుమకొండ జిల్లా పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘములో గతంలో సభ్యులుగా ఉన్న గంగపుత్రులను తిరిగి పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘములో సభ్యులుగా కొనసాగించగలరని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఆధ్వర్యములో హనుమకొండ జిల్లా మత్స్యశాఖ అధికారికి వినతి పత్రము అందచేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘము గ్రేటర్ వరంగల్ నగర ఉపాధ్యక్షులు పూస శ్రీనివాస్ గంగపుత్ర పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘము ఉపాధ్యక్షులు ముద్రగడ రాజేందర్ గంగపుత్ర సభ్యులు రాచకట్ల రాజేందర్ గంగపుత్ర పొక్కుల సారంగపాణి గంగపుత్ర రాచకట్ల నారాయణ స్వామి గంగపుత్ర గబ్బెట కష్ణమూర్తి గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న గౌడ గర్జనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అక్టోబర్ 1న నిర్వహించ తలపెట్టిన గౌడ గర్జనను విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ అధ్యక్షుడు బొనగాని యాదగిరిగౌడ్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లాల గణేష్ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో నిర్వహించి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గౌడలను విస్మరించిన పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. జనాభాలో 12 శాతం ఉన్న గౌడలు ఐక్యమై అక్టోబర్ 1న నిర్వహించతలపెట్టిన గౌడ గర్జనలో గౌడల సత్తా చాటాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఒక్క సీటు గౌడలకు కేటాయించేలా ప్రధాన రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో గౌడులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం గౌడలను విస్మరించిందని దుయ్యబట్టారు. అక్టోబర్ 1న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్‌లో జరిగే గౌడ గర్జన సభతో అన్ని రాజకీయ పార్టీలకు భయం పుట్టుకోరావాలని అన్నారు. గౌడ గర్జన ఒక లక్ష మందితో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్తులు ఇంటికి ఒక గౌడ్...ఊరికి ఒక వాహనం ఎక్కి పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా వేలాదిగా రావాలని పిలుపునిచ్చారు. అనంతరం గౌడ గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, నకరికంటి మోహన్ గౌడ్, బొమ్మగాని కుమారుస్వామి గౌడ్, వల్లల సాంబయ్య గౌడ్, వల్లల గంగాధర్ గౌడ్, బొమ్మగాని రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మెకు హసన్‌పర్తి శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆశ వర్కర్ల 18 డిమాండ్లు పరిష్కారం చేయకపోతే, సిఐటియు ఆధ్వర్యంలో యావత్ కార్మిక వర్గాన్ని వారికి అండగా నిలిపి సమ్మె ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్లా అశోక్, జిల్లా నాయకులు కూస రాజేష్, ఆశ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన కోరికలు తీర్చాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి న్యాయమైన కోరికలు తీర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల తాసిహీల్దార్ కు అంగన్వాడి సమ్మె నిర్వహిస్తామని మెమోరండాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ . సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు హనుమకొండ ప్రాజెక్టులోని ధర్మసాగర్ మండలం నేటి నుండి సమ్మెను నిర్వహిస్తామని ఈ సందర్భంగా తహసీల్దార్‌కు మెమోరండం సమర్పించారు. వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు వేల్పుల సారంగపాణి, మండల అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షులు బొడ్డు వసంత, బేబీ రాణి, లత తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాను: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సహకార సంఘాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ హౌసింగ్ బోర్డులో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ ఏర్పాటు చేసుకున్న నూతన సహకార సంఘం సమావేశ కార్యక మానికి సోమవారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ సహకార సం ఘాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు. సహకార రంగాలను బలోపేతం చేయాలి అనుకొని వాటిని బలపేతం చేసే దిశగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ సంఘానికి తోడ్పాటుగా తన వేతనం నుండి రూ.1,16,000 (రూ.లక్ష 16 వేలు) అంది ంచారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికి పోతున్నటువంటి వారికి భరోసా కల్పించి, ఐక్యత చేయాలని సంకల్పించి, వారి అభివృద్ధికి కషి చేస్తున్నానని అన్నారు. కరోనా సమయంలో అన్ని వర్గాల వారికి అండగా ఉన్నానని తెలిపారు. సహకార రంగంలో ఒకరికోసం అందరం అందరికోసం ఒక్కరు అనే నినాదంతో నిరంతరం సహకారంగా సంఘం బలోపేతం కోసం పనిచేస్తున్నానన్నారు. అందరికీ సహకార వేదికలు ఏర్పాటు చేశామని తెలిపారు. రిటైర్డ్ ఎంప్లాయిస్, రిటైర్డ్ లెక్చరర్స్, రిటైర్డ్ టీచర్స్ అందరికీ కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా చిన్న అధికారి నుండి సిపి వరకు అం దరితో మాట్లాడుతున్నానని తెలిపారు. పదవుల కోసం పనిచేస్తలేనని, మీతో ఉన్న అనుబంధంతోనే పని చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు వారి సంక్షేమ అభివృద్ధికి నా పూర్తి స్థాయి సమయాన్ని కేటాయించి అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్‌లో ధర్మసాగర్ కార్య కర్తల విస్తృత సమావేశ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభీష్టం మేరకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థిగా నన్ను ఎంపిక చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ఈసందర్భంగా ఎన్నికల ప్రచార నిమిత్తం నాసెంటిమెంటులో ధర్మసా గర్ ప్రజల యొక్క అండదండల కోసం నా శాయశక్తులా నీతి నిజాయితీలతో పని చేస్తానని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నా పూర్తి సమయాన్ని, ఇన్ని సంవ త్సరాల అనుభవాన్ని, పూర్తిస్థాయిలో ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచా యతీని దత్తత తీసుకొని అభివృద్ధికి తోడ్పడతానన్నారు. నాకిలాంటి వ్యక్తిగత స్వార్థం గాని, మరి ప్రత్యేకించి వ్యక్తిగత ఎజెండా గాని లేదని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న సమస్యల కోసం, ప్రజా సంక్షేమ కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. నన్ను మీ గ్రామం, మండలం కడుపులో పెట్టుకొని ఆశీర్వదిస్తారని ఆశతో మీ ముందుకు వచ్చానని మీరిచ్చిన ఓటు అనే భిక్షతో ఉమ్మ డి రాష్ట్రాలలో ఒక గుర్తింపు పొందిన ప్రజా నాయకునిగా మొదటగా ఈధర్మసాగర్ గ్రామానికి దక్కుతుందని ఆరోపించారు. ఈసందర్భంగా ప్రతి కార్యకర్త పనిచేసే ప్రజల సమస్యలను నా దృష్టికి తీసుకొచ్చి వారి సంక్షేమ మార్గాల కోసం నేను అహ ర్నిశలు పనిచేస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీ టీసీలు రొండి రాజు, కొలిపాక వనమాల, బొడ్డు శోభ సోమ య్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి వెంకట నర్సమ్మ, మాజీ జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్, మాజీ సర్పంచ్‌లు కొలిపాక రజిత, నాయకులు, ప్రజా ప్రతినిధులు బొడ్డు అరుణ ఇమాన్, బొడ్డు ప్రభుదాస్, అనురాధ టాగూర్, రావుల వెంకటరెడ్డి, కట్కూరి గోపాల్ రెడ్డి, మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ధర్మసాగర్



సీఎం కేసీఆర్ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి ఎంపీటీసీ రొండి రాజు ఆధ్వర్యంలో 200 మంది కార్య కర్తలను బిఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరి సారధ్యంలో సోమవారం చేరడం జరి గింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొని మాట్లా డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న తీరును చూసి, అనేకమంది కాంగ్రెస్ మరి ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగు తుందన్నారు. ఇదే రీతిగా ధర్మసాగర్ ఒకటవ ఎంపీటీసీ రొండి రాజు ఆధ్వ ర్యంలో దాదాపు కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేయడం శుభ సూచ కమన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజ కవర్గాల్లో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందన్నారు. అనం తరం రొండి రాజు మాట్లా డుతూ నేడు జరుగుతున్న రాజకీయ పరిణా మాలు చాలా విడ్డూరంగా ఉం దన్నారు. కార్యకర్తలను గుర్తించలేని స్థితిలో నాయ కులు ఉన్నారని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో పురోగతి లేక ఆధిపత్య పోరులో మేమంటేమేము అనే నినా దంతో క్రమశిక్షణ లేని పార్టీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే నేడు అధికార దాహంతోనే అనేకమంది ఒక నిబద్ధతలేని నాయకులుగా వస్తున్న క్రమంలో మనస్థాపానికి గురై నేడు పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపిటిసిలు వనమాల, శోభ, నాయకులు అనురాధ ఠాగూర్, బొడ్డు ప్రభుదాసు, బొడ్డు సోమయ్య, రావుల వెంకటరెడ్డి, వెంకటనరసమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఆరోగ్య కేంద్రానికి జాతీయ గుర్తింపు



జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా.సాంబశివరావు

నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు లభించిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం డా.సాంబశివరావు మాట్లా డుతూ ఆగష్టు నెలలో జాతీయ నాణ్యతా ప్రమాణాల కమిటీ బంద సభ్యులు డాక్టర్ అరుణ్ త్రివేది,ప్రశాంత్ సత్య దిల్ కప్పే జిల్లాలోని ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పలుమార్లు సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలు,వసతులు జాతీయ కార్యక్రమల అమలు, రికార్డుల నిర్వహణ,రోగుల తో ఇంటర్వ్యూ చేసి వివిద అంశాలను, సేవలను పరిశీలించడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ పలుమార్లు తనిఖీలు చేసి సూచనలు, సలహాలను అందించారు. వాటిని తూచా తప్పకుండా మండల వైద్యాధికారి డా.స్పందన విజయవంతంగా నిర్వహించారు. దాని ఫలితమే జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది అన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులను,డాక్టర్లను,సిబ్బందిని జిల్లా నాణ్యతా ప్రమాణాల బందం అభినందించారు.

నిరుపేద విద్యార్థికి పరకాల ఏసీపీ అండ

ఔదార్యాన్ని చాటుకున్న ఏసీపీ కిషోర్ కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్



నీట్ లో ఉత్తమ ర్యాంకు సాధించిన నిరుపేద విద్యార్థికి పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆర్థిక సహాయాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. సోమ వారం ఆత్మ కూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో భూపాలపల్లి జిల్లా పెద్దా పూర్ గ్రామానికి చెందిన రత్నం యశ్వంత్ అనే విద్యార్థికి నీట్ లో 600 ర్యాంకు సాధించి మమత మెడికల్ కాలేజ్ ఖమ్మం ఎంబీబీఎస్ సీటు ను సాధిం చారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థికి ప్రభుత్వ ఫీజులు కట్టడానికే డబ్బుల్లేని విషయం తెలుసుకున్న పరకాల ఏసిపి కిషోర్ కుమార్ విద్యార్థిని పిలిపించుకొని ఎంబిబిఎస్ చదువు పూర్తి అయ్యేంత వరకు ప్రతి సంవత్సరం అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్,మాస్ సేవా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 1 లక్ష రూపాయలు అందజేస్తానని భరోసానిచ్చారు. తక్షణ సహాయం కింద 20వేల రూపాయలను అందజేసి విద్యార్థిని అభినందించారు. పట్టుదలతో చదువుకొని ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవడంతో పాటు సమాజసేవ చేయాలని సూచించారు. విద్యార్థి తండ్రి నర్సయ్య ఏసీపీ కిషోర్ కుమార్ ను మీ దయ వల్లనే మా కుమారుడు డాక్టర్ అవుతున్నాడని కతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ రవి రాజు,ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి గాదె వెంకటరెడ్డి లు అన్నారు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఆశా కార్యకర్తల సమ్మెలో భాగంగా మొదటి రోజు దీక్షలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఎస్ఐపిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇస్తూ సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపచేయాలన్నారు ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులలో ఆశాలకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు ఆశాలకు ప్రసూతి సెలవులు జారీ చేయాలన్నారు సమస్యలు పరిష్కరించానట్లయితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముల్కనూర్ వంగర పీహెచ్సీల పరిధి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటేలో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-వేలేరు



సిద్దిపేటలో జరిగిన 37వ జాతీయ షోటోకన్ కరాటే కప్-2023 టోర్న మెంట్ లో కెజిబివి వేలేరు విద్యా ర్థినిలు పాల్గొని 4 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్ సాధిం చారు. వేలేరు కేజీబీవీ విద్యా ర్థినిలు కరాటేలో శిక్షణ పొంది సెప్టెంబర్ 24న సిద్ది పేటలో జరిగిన కరాటే నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి నలుగురు విద్యా ర్థినిలు 4 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్ సర్టి ఫికెట్స్ సాధించి టీం తరపున కప్పు గెలుచుకున్నారు. ఇం దుకు విద్యార్థినిలను కరాటే లో శిక్షణ నిచ్చిన సందీప్ ను పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ స్రవంతి, పిఈటి కిరణ్మయి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను పాఠశాలలో అభినందించారు.

టీఎస్‌పీఎస్‌సీ పాలకవర్గాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం టి ఎస్ పి ఎస్ సి రద్దు కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించామని బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పరకాల అసెంబ్లీ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పరకాల అసెంబ్లీ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ మండలాల నాయకులు కలెక్టర్ కార్యాలయంలో టిఎస్పిఎస్సి అక్రమాలను నిగ్గు తేల్చాలని గ్రూప్ వన్ ఒకటి ప్రశ్నపత్రాల లీకేజీలో అవినీతి పాల్పడిన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి , అతని పాలకవర్గం వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ ప్రధానంగా డిమాండ్ చేస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ కేసును సిబిఐకి అప్పగించాలని డీఎస్సీ పోస్టులను 13, 087కు పెంచాలని టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి అతని సిబ్బంది సభ్యులను, ఎస్సై వెంకటలక్ష్మి లను నిందితులుగా చేర్చి సీబీఐ కి అప్పగించాలని బహుజన సమాజ్ పార్టీ పరకాల అసెంబ్లీ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్ మెమోరాండంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు యండి అంజాద్ భాష ,పరకాల మండల అధ్యక్షులు పెండ్యాల మహేందర్, మండల కార్యదర్శి బొచ్చు రవికుమార్, నడి కూడ మండలం కౌకొండ గ్రామ అధ్యక్షులు మేకల విష్ణు, విప్లవ కుమార్ ఏకు సంజయ్ ,కార్తీక్ ,రవి , బిఎస్పి మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో రూ.నాలుగు లక్షలు పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూర్



జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా నాలుగు లక్షల రూపాయలు తీసుకొని వస్తుండగా పట్టు కున్నామని సిఐ రవిరాజు తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ సెంటర్లో జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీ చేస్తుండగా హన్మకొండ నుండి వస్తున్న నల్లబెల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన ఎ రవీందర్ అనే వ్యక్తి నాలుగు లక్షల రూపాయలు తీసుకొని వస్తుండగా గూడెప్పాడ్ సెంటర్లో వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. వాటిని రెండు రోజుల్లో ఆధారాలు చూపించకుంటే ఇన్కమ్ టాక్స్ అధికారులకు అందజేస్తామని సిఐ రవిరాజు తెలిపారు. ఈ వాహనాల తనిఖీలలో శాయంపేట సిఐ మల్లేష్, దామెర శాయంపేట ఎస్సైలు ఉన్నారు.

సర్పంచ్, కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎంపిటిసి రజనీకర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామ అభివద్ధి కోసం వచ్చిన నిధులను పనులు చేయకుండానే నిధులు స్వాహా చేసినందుకు సర్పంచ్ బీరంశ్రీలత రామకష్టారెడ్డి,పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుట్ర చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సోమవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామపంచాయతీలో గత ఆరు నెలల క్రితం విచారణలో నిధులు దుర్వినియోగం అయినట్లు వచ్చినా కూడా నేటి వరకు చర్యలు తీసుకోలేదని ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ పై పంచాయతీ కార్యదర్శి క్రాంతి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయాన్ని మానవ హక్కుల కమిషన్ కు,హైదరాబాద్ లోకయుక్త లో ఫిర్యాదు చేస్తానన్నారు. నిధులు ఉల్లంఘన జరిగినట్లు అన్ని ఆధారాలున్నా కూడా జిల్లా పంచాయతీ అధికారి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్ కు తెలిపారు.గ్రామ అభివద్ధి వీరి వల్లనే కుంటుబడిందని ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి అన్నారు. మీరైనా చర్యలు తీసుకొని గ్రామ అభివద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీటీసీ కోరారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరిన ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,వీరికి తోడైనారని దీంతో ఏకగ్రీవంగా ఎన్నికైన గూడెప్పాడ్ గ్రామపంచాయతీ అభివద్ధికి నోచుకోకుండా పోయిందన్నారు.

వంగరను సందర్శించిన లక్నో ఐఎఫ్‌డబ్ల్యూజె నాయకులు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో కి చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సీనియర్ నాయకులు రాజేంద్ర ది వేది భూపేష్ దూబే సోమవారం సందర్శించారు వంగర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మ్యూజియం సెమినార్ హాల్ లైబ్రరీ జ్ఞాన్ మందిర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇంట్లో ఉన్న ఫోటో గ్యాలరీని పివి వాడిన వస్తువులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి దేశ ప్రధానిగా సేవలందించిన పీవీ నరసింహారావు జీవిత విశేషాలపై అధ్యయనం చేస్తున్నామని అన్నారు పివి గొప్ప ఆర్థికవేత్త దేశాన్ని అభివద్ధి పథంలో నడిపించిన గొప్ప మేధావి అని కొనియాడారు పీవీ ఆర్థిక విధానాలే నేటికీ ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు వారి వెంట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒల్లాల జగన్ ఐ ఎఫ్ డబ్ల్యు జె జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడితాటి బాపూరావు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుంచు ఐలయ్య పాల్గొన్నారు.

ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న ఆర్బిఎల్ బ్యాంక్

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



కస్టమర్లకు నమ్మకమైన, ఆకర్షణీ యమైన వడ్డీరేట్లతో ఆర్బిఎల్ బ్యాంకు సేవలందిస్తుందని క్లస్టర్ హెడ్ రమేష్ నాయుడు తెలిపారు.సోమవారం హనుమకొండ జిల్లా నక్కలగుట్ట జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్బిఎల్ బ్యాంకు బ్రాంచ్ ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ లో 549లో బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు అన్ని రాష్ట్రాలతో పాటు తెలంగాణలో 34వ బ్రాంచ్ అని ఆయన తెలిపారు. తమ బ్యాంకు సేవలకు ఆకర్షితులై న కస్టమర్లు దినది నాభివృద్ధి చెందుతూ 30 మిలియన్ల కస్టమర్లు తమ బ్యాంకు సేవలు పొందుతూ లక్ష కోట్ల డిపాజిట్ల తో కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఆర్బిఎల్ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి కస్టమర్లకు గరిష్ట స్థాయిలో వడ్డీ రేట్లు లభిస్తున్నాయని, కస్టమర్ డిమాండ్ల మేరకు అన్ని రకాల లోన్లు తమ సంస్థలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రుణాలకు సంబంధించి తమ బ్రాంచ్ లో సేవలు అందుబాటులో ఉంటాయని బ్యాంకు మేనేజర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు దాస్యం విజయభాస్కర్, 46 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, జోనల్ హెడ్ ఆపరేషన్ అబ్రపూడి కష్ణ, మార్కెటింగ్ హెడ్ విజయ్, ఆపరేషన్ హెడ్ యోగితా ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాధునికి పూజలు.. మహాఅన్నదానం



నవతెలంగాణ-మట్టెవాడ

నగరంలోని రంగశాయిపేట ఆదర్శకాలనీ లో గల ఫ్రెండ్స్ యూత్ అసోసి యేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా సోమవారం గణపతికి విశేషా పూజా ధికాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు బైరి ఈశ్వర్, పరికిపాండ్ల మహేష్, అవునూరి రాజు కుమార్, అవునూరి శివ, బైరి వరుణ్, పరికిపండ్ల ఆర్యన్, అవునూరి మని, శంకర్, రమేష్, చరణ్, పవన్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని శనబోయిన పూజశ్రీ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైందని పిఈటి యాదగిరి తెలిపారు. హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ 14 సంవత్సరాలలోపు విద్యార్థుల విభాగంలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైందని తెలిపారు. ఈనెల 30న నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూజశ్రీని ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, స్వరూప, వేణు, విజయశ్రీ, సిరాజ్, శంకర్, ఉమా, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కేంద్రంతో పాటు గ్రామాలలో వాడవాడల్లో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని 1వ వార్డ్‌లో సాయంత్రం 7.00 గంటలకు, అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ పరిధిలోని ఎస్‌బీఐ మినీ బ్యాంకు వద్ద నెలకొల్పిన గణేష్ మండపం వద్ద 54 ప్రసాదాలతో గణేశునికి సమర్పించారు. ఈ కార్యక్రమాలలో సందెల కవిత, భారతి, హేమ, కిషోరి, అలాగే ఒకటో వార్డులో కనుకయ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసినిలతో కలిసి ఆయన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజా వాణిలో దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడేనికి చెందిన మహమ్మద్ మసూద్ అలీ తన భూమిలో చెక్ డ్యామ్‌లు నిర్మించారని, తనకు నష్టపరిహారంతో పాటు ఉద్యోగం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నాడు. కొడకండ్ల మండలం రామారం గ్రామానికి చెందిన గుగులోతు మోహిత్ సింగ్ తన భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కారే శ్యామల తమ భూమి కొటేషన్ చాలా కన్వర్షన్‌గా ఆన్లైన్లో చూపిస్తుందని, ఏలాంటి దరఖాస్తు చేయలేదని, వ్యవసాయ భూమిగా నమోదు చేయాలని కోరారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నిరంజన్ రెడ్డి తన భూమిని ధరణిలో నమోదు చేసి పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం 86 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డిఆర్‌డిఏ పిడి రామ్ రెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జెడ్పి సీఈఓ అనిల్ కుమార్, డీఎస్ఓ రోజా రాణి, ఎన్‌పీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, కలెక్టరేట్ సూపర్ మన్సూర్ అలీ పాల్గొన్నారు.



జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గార్ల

మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి క్రీడా పోటీలలో మండల కేంద్రానికి చెందిన ఆశ్రమ పాఠశాల విద్యార్థునులు ఖోఖో, కబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల హెచ్‌యం డి.కోటేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో 67 ఎస్‌జిఎఫ్ మానుకోట జోనల్ స్థాయి పాఠశాల ఎంపిక క్రీడా పోటీలలో అండర్-14 విభాగం ఖోఖోలో ప్రథమ స్థానం, అండర్-17 బాలికల విభాగం కబడ్డీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థునులకు మొమెంటోలు, ప్రశంసాపత్రాలు అందించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరచడంతో హెచ్‌యం డి.కోటేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.



పది వేల రూపాయల విరాళం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీ వక్రతుండ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు విరాళం ఇవ్వాలని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నాయకుడు ఏల సోమ సుందర్‌ను కలిసి అడగగా వెంటనే స్పందించి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పది వేల రూపాయల విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని,భక్తి భావంతో సమాజంలో శాంతితో పాటు జ్ఞానసముపార్జన సాధ్యం అవుతుందని, ప్రతీ కుటుంబం క్రమశిక్షణతో మెలగాలంటే వారి ఆధ్యాత్మిక భావన దోహదం చేస్తుందని, ప్రతీ ఒక్కరం సామాజిక సేవాకార్యక్రమాలను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత ప్రాప్తిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వక్రతుండ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు మానూరి కోటి, బోయిని శ్రీను, బోయిని శివ, సచిన్, బోయిని నవీన్, బండారి శ్రవణ్, దుప్పటి రక్షిత్, రాజ్, బోనగిరి మని, సంపత్, రెడ్డిరాజుల ఉదయ్ కిరణ్, పాలకుర్తి వెంకన్న, సాయి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేత



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ పుష్పలతకు అందజేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ సమ్మె సందర్భంగా సమ్మె విరమిస్తే డిమాండ్లు పరిష్కారిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని, సామాజికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక అణిచివేత వివక్షతకు గురి చేస్తుందని గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల కక్ష సాధింపు ధోరణి సారికాదరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఏ కుమార్, కొనసోతి రమేష్, గాదరి రాము, పెద్దూరి సోమశేఖర్, సామ యాదగిరి, పరంజ్యోతి, లకావత్ యాకోబు, వీర్ల అంజయ్య, ఒడిశాల రాములు, జలగం కృష్ణ, రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పంపిణీలో అర్హులకు అన్యాయం

పట్టణంలో మంచినీటి సరఫరా పై అధికారుల నిలదీత



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పారదర్శకత పాటించడం లేదని అర్హులకు అన్యాయం జరుగుతుందని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, ముల్కనూరు ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్‌లు నిలదీశారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడిగా, వేడిగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులు సభలో తమ ప్రగతి నివేదిక ప్రవేశపెడుతుండగ జోక్యం చేసుకుని బీసీ బంధు, గృహలక్ష్మి, మైనారిటీ బంధు పథకంలో లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయకుండా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సూచించిన లబ్దిదారుల పేర్లు మాత్రమే ఎంపిక చేశారని వైస్ ఎంపిపి కె.శ్రీనివాస్, ఎంపిటీసి యం.వెంకట్ లాల్ సమావేశంలో తీవ్ర స్థాయిలో విమర్శించారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తే మిగతా పార్టీలకు చెందిన అర్హులైన లబ్దిదారుల పరిస్థితి ఏంటని సభలో అధికారులను నిలదీశారు.వ్యవసాయ శాఖ అధికారి రామారావు నివేదిక ప్రవేశ పెట్టగా పూర్తి స్థాయిలో రైతు రుణాలు మాఫీ కాలేదని అధికారులు జాప్యాన్ని వీడాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ముల్కనూరు వైద్య అధికారి అవినాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలంలో 14 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని ఆరోగ్య సిబ్బంది అధ్వర్యంలో శానిటేషన్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ హాస్పిటల్‌లో మాత్రమే ఎలిషా పరీక్ష ద్వారా డెంగ్యూ నిర్ధారణ అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 445 మంది గర్భిణీలకు కాన్పులు చేయగా కేవలం ఒక్కరికీ మాత్రమే కేసీఆర్ కిట్, ఎమౌంటు రావడం పట్ల ఎంపిటీసి వెంకట్ లాల్ వైద్య అధికారిని ప్రశ్నించారు. పట్టణంలో నాలుగు రోజుల పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగి మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లు మీద ఆందోళన చేశారని సంబంధిత అధికారులు మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీటీసీలు శ్రీనివాస్, వెంకట్ లాల్‌లు అధికారులను ప్రశ్నించారు. అన్ని వనరులు ఉన్న మంచి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కో-అప్షన్ సభ్యులు ఖదీర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, తహశీల్దారు స్వాతి బిందు, ఎంపిడివో రవీందర్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు బి.మోతీలాల్, బి.శ్రీను, బి.రాంబాయి, వి.జానకీ రాణి, యం.జ్యోతి, జి.రుక్మిణీ, బి.ఉషా, ఆర్.శంకర్, డి.రాజకుమారి, మంజుల,కిషోర్ కుమార్, సజన్ స్వరూప్, ముత్తమ్మ, వసుంధర, మహేందర్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి : డీఈఓ రామారావు

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని డీఈవో రామారావు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జీవన నైపుణ్యాలపై అవగాహన శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలకు కౌమార దశ ఎంతో ముఖ్యమని, ఈ దశలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం అవసరమని తెలిపారు. విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవడంతోపాటు స్వీయ అవగాహన, తమను తాము తెలుసుకోవడం, భావోద్వేగాల నియంత్రణ, భావవ్యక్తీకరణ వంటి అంశాలపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు తీసుకునే నిర్ణయాల పర్యవసానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, ఆర్పీలు శ్రీదేవి, దుర్గాభవాని, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



పాఠశాలలో ప్రసాద్ శర్మ సిద్ధాంతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్వి అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి జన్మదిన వేడుకలను విద్యార్థుల నడుమ సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ ఈ విద్య సంవత్సరానికి పాఠశాలకు కావలసిన విద్య వాలంటీర్‌కి అవసరమయ్యే సంవత్సరం పాటు ప్రతినెల జీతాన్ని అలాగే పాఠశాలలో సౌకర్యాలు మెరుగు కోసం పిల్లలకు డిజిటల్ విద్యాబోధన కోసం ఎల్ఈడి టీవీ, డిజిటల్ వికీపీడియా అలాగే మరెన్నో ప్రాథమిక అంశాలతో కూడిన డిజిటల్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య మాట్లాడుతూ ఇతర ఉపాధ్యాయుల పిల్లలందరికీ కావలసిన మంచి మార్గ నిర్దేశికత్వం చేస్తూ వారికి కావలసినటు వంటి కంప్యూటర్, పుస్తకాలు, బ్యాగులు ఇవ్వడం ఇలా ఎన్నో సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని, ఇంకా మీకేం కావాల్నా చేస్తానని ప్రసాద్ శర్మ వాగ్దానం ఇచ్చారని తెలిపారు. పాఠశాల తరపున కృతజ్ఞతగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు ఉమారాణి, ఉషారాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పోషకాహార మహోత్సవాలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీలో సోమవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి సెంటర్‌కు వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి పిల్లలకు అంగన్వాడి సెంటర్‌లో సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామస్వామి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జగదాంబ, మమత, సరిత, సారమ్మ అరుణ, కృష్ణకుమారి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముందస్తు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-దోర్నకల్/గార్ల

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో ఈ నెల 28నుండి చేపట్టనున్న సమ్మెలో భాగంగా సోమవారం ముందస్తునోటీస్‌ను విద్యా శాఖ అధికారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనంపై 2 వేల రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారని కార్మికుల చేసిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా జీవో 8ని విడుదల చేసారని పెరిగిన వేతనం ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మూడు జతల బట్టలు ఇవ్వాలని, అక్రమంగా కార్మికుల తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో ఎం.లక్ష్మి, ఎస్.ఉపేంద్ర, సిహెచ్.సరోజ, పీకే.దేవి, ఆర్.ధనలక్ష్మి, ఎస్‌కే.మైబీబీ, బి.జ్యోతి, రఘు తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

టీఆర్ వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్

నవతెలంగాణ-తొర్రూరు

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టీఆర్ వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి జాన్సన్ తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి ప్రకాష్‌లను రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మోడెం వెంకన్నలు సత్కరించారు.ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవ తీసుకోవడం వల్ల ఎన్నో ఏండ్లుగా పెండింగులో ఉన్న విద్యుత్ ఆర్టిజన్ల సమస్య తొలగిపోయిందన్నారు. సంవత్సరాలుగా రెగ్యులరైజ్ చేయాలని కార్మికులు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారని, కేసీఆర్ ఒక కలంపోటుతో 25 వేల విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేశారన్నారు. దీంతో వారికి అన్ని రకాల సదుపాయాలు దక్కుతున్నాయని, ఇతర ఉద్యోగుల్లాగే ఇంక్రిమెంట్లు, పీఆర్సీ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. 60 ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వమూ విద్యుత్తు సమస్యను పరిష్కరించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందన్నారు. నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల పాటు, వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేసే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తి దేశం నలుదిశలా వ్యాపించిందని చెప్పారు.ఈ కార్యక్రమంలోనాయకులు మల్లారెడ్డి, గోవింద్, రవీందర్, నరసయ్య, వెంకట సోములు, కందగట్ల అశోక్, సలుగు నరసయ్య పాల్గొన్నారు.



ఎంపీడీవోకు జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-దేవరుప్పుల

గత సమ్మె తాత్కాలిక విరమణలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిచో అక్టోబర్ రెండవ తారీఖు నుంచి సమ్మె కొనసాగిస్తామని మండల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం సీఐటీయూ నాయకులు సోమవారం ఎంపీడీవో సురేష్ కూమర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అ సంఘం గౌరవాధ్యక్షులు సింగారపు రమేష్, మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు నాయకులు ఐలయ్య, యాదగిరి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలపై... ప్రభుత్వం చర్చలు జరపాలి

నవతెలంగాణ-కురవి

అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్లపై చర్చలు జరపాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయ సమీపంలో 15 రోజులుగా అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలు 15 రోజులుగా నిరవధిక సమ్మెలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎందుకు స్పందన రావడంలేదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మె చేపడుతున్న అంగన్వాడీలతో చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రతతో పాటు, కనీస వేతనం, గ్రావిటీ, పెన్షన్ విధానాన్ని, అమలుపరిచి అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అంగన్వాడి జిల్లా నాయకురాలు సరోజ, అంగన్వాడీ టీచర్లు తార, జ్యోతి, భద్రమ్మ, కవిత, సంధ్య కుమారి, నిర్మల రూప, సుగుణ, లక్ష్మి, భారతి, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి బావిలో పడి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాజీ పేట గ్రామానికి చెందిన అశోక్(48) ద్విచక్ర వాహనం పై గౌరారం నుంచి బాలాజీ పేట వస్తుండగా అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు.



బీజేపీ మండలాధ్యక్షులుగా మైదం సురేష్ నియామకం



నవతెలంగాణ-నర్సింహులపేట

మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా మైదం సురేష్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు సోమవారం నియామక పత్రం అందజేశారు. మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం సురేష్ గత కొన్ని సంవత్సరాలుగా భాజపా పార్టీలో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న పనికి గుర్తింపుగా మండల అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు బానోత్ ప్రభాస్ నాయక్, నాయకులు యాప సీతయ్య, రాజవర్ధన్ రెడ్డి, చీకటి మహేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్య, అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డిల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి నియామకం చేసినందుకు, భాజపా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మైదం సురేష్ తెలిపారు.

సీతారాం రెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల సోసైటీ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి సతీమణి జూలకంటి శ్రీదేవి ఇటీవల మృతి చెందగా సోమవారం వారి సతీమణి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ బెల్లయ్య నాయక్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మునలయ్య కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరిమండ్ల గుట్టయ్య గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పద్మ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుందర్, ఎంపీటీసీ వెంకట్ లాల్, ఊగెందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ స్కూల్‌కు ఇనుగుర్తి క్రీడాకారుడు ఎంపిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

గత నెల 19వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో వాలీబాల్ అకాడమీలో ప్రవేశానికి సెలక్షన్స్ నిర్వహించగా ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి కొంతం సాయి కుమార్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అంతర్జాతీయ బ్యాట్మెంటన్ రెఫ్రీ కుమ్మ రాజేందర్, కోచ్ సట్ల బిక్షపతిలు తెలిపారు. గతంలో సాయికుమార్ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని ఎంపికైన సాయికుమార్‌ను పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం గోపి, ఉపాధ్యాయులు యాకయ్య, శ్రీనివాసరావు, వాలీబాల్ మాజీ జాతీయ క్రీడాకారులు కూటికంటి కిరణ్ కుమార్, ప్రణయ్ కుమార్, సాగర్ రెడ్డి, రాజేష్, పవన్, సందీప్ అభినందించారు.

సామాజిక మాధ్యమాన్ని సక్రమంగా వాడుకోవాలి

మహబూబాబాద్ ఎస్పీ చంద్ర మోహన్



నవతెలంగాణ-మహబూబాబాద్

సామాజిక మాధ్యమాన్ని (వాట్సాప్ గ్రూప్లలో, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్) సక్రమంగా వాడుకోవాలని అట్లాకాకుండా ఒక వ్యక్తికి, సామాజిక వర్గానికి, పార్టీల స్వేచ్ఛ, భద్రతకు, గౌరవానికి భంగం కలిగే విధంగా సోషల్ మీడియా వేదికగా హై ప్రొఫైల్ వీఐపీలను టార్గెట్ చేసి వాళ్ళను కించపరిచే విధంగా పోస్టులు, ఫోటో మార్ఫింగ్‌లు వీడియోలు పెట్టినా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రూప్ అడ్మిన్ తక్షణమే అట్టి పోస్టులను గ్రూపు నందు తొలగించాలని సూచించారు. లేనియెడల పోస్ట్ చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌లపై ఇండియన్ పీనల్ కోడ్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాజీ యాక్ట్-2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ తెలిపారు.

15వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో అంగన్వాడిలను పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని హామీ ఇచ్చి దాని అమలు చేయలేదని, దీంతో మాకు శ్రమకు తగ్గ ఫలితం కావాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వాల కక్షసాధింపు చర్యలకు దిగడం మంచి పద్ధతి కాదని వెంటనే వాటిని మానుకోవాలని అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. సోమవారం 15వ రోజు సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర జాతీయ రహదారిపై గంటసేపు అంగన్వాడి టీచర్స్ అండ్ వెల్ఫేర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా బెస్త సంపూర్ణ మాట్లాడుతూ మేము కడుపు మండి ఆకలి కేకలతో ఆందోళనలు, పోరాటాలు చేస్తుండగా మాబాధలను అర్థం చేసుకోలేని ప్రభుత్వాలు కారాలు మీరాలు దువ్వుతున్నాయని వారికి ఇదితగదని ఆమె హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించడం కోసం ప్రతినిధులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడి పోరాటం జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, విస్సంపల్లి మాజీ సర్పంచ్ ఫతేపూరపు అర్జయ్య వారి పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలు జ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప తదితరులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర, ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేపు జరిగే కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, మంగమ్మ లలిత,యశోద, భారతి, భాగ్య, సుధా, సుగుణ, లలిత, విజయ లక్ష్మి, సరిత, సునీత, నాగేంద్ర, ఎల్లమ్మ, వీరమ్మ, రమ పాల్గొన్నారు.

గార్ల : అంగన్వాడిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకుండా సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వీడనాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపడుతున్న సమ్మె సోమవారం రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం సమ్మె పట్ల మొండి వైఖరి అవలంభిస్తూ పోతే సమ్మెను ఇలాగే యధావిధిగా కొనసాగిస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సిఐటియు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. సమ్మెలో అంగన్వాడీ యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలా దేవి, టి.పద్మ, బి.కృష్ణ కుమారి, శ్రీ లక్ష్మి, విక్టోరియా, ఎమ్మాల్య, వసంత తదితరులు ఉన్నారు.

గూడూరు : అంగన్వాడీ టీచర్ల సమ్మె సోమవారం నాటికి 15 రోజులకు చేరింది. గూడూరు మండల పరిషత్ కార్యాలయం ముందు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బోల్లికొండా మధు, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టి వెంకన్న, జిల్లా కార్యదర్శి ఆర్ఎం వీరస్వామి, సీతానాగారం గ్రామ అధ్యక్షులు కిషన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్ శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కార్యదర్శి సాయికుమార్, డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.








ఈ ఏడాది నుంచి హార్టికల్చర్ తరగతులు ప్రారంభం : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి అనుబంధంగా ఏడాది నుంచి హార్టికల్చర్ డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామంలోని కృషి విజ్ఞాన్ కేంద్రం (కేవీకే)కి అనుబంధంగా హార్టికల్చర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లను మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. హార్టీకల్చర్ కళాశాలలో ఈఏడాది నుండి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అడ్మిషన్లు, తరగతుల నిర్వహణ, విద్యార్థులకు సౌకర్యాల ఏర్పాట్ల పై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్ జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉద్యాన డిగ్రీ కళాశాలను ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడుతుందని, ఈ ఏడాది అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, వైస్ ఛాన్సలర్ నీరజ, ప్రొఫెసర్లు అధికారులు పాల్గొన్నారు.



కోతుల బారీ నుండి పంటలను రక్షించాలి

రోడ్డుపై రైతుల రాస్తారోకో

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కోతుల బారీ నుండి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని కేసముద్రం నుండి గూడూరు వెళ్లే ప్రధాన రహదారి పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కోతుల మూలంగా పంటలు నాశనం చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలిచ్చి వాటిని పట్టించి దట్టమైన అడవులలోకి వాటిని తరలించే విధంగా చర్యలు చేపట్టాలని వారు అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దశల వారీ పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, జోగు రవీందర్, కంకల కుమారస్వామి, తండ సంపత్, కంచ రాములు, అంకిరెడ్డి వీరన్న, కంది సుధాకర్, ఎండి సర్వర్, కంకల దేవయ్య కంకల శ్రీనివాస్, సముద్రాల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నరసింహులపేట



తెలంగాణ రాష్ట్ర పాలనలో అంగన్వాడీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం దృష్టి సారించక పోవడం వల్లే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మెకు దిగారని అంగన్వాడి మండల సంఘం నాయకురాలు లలిత అన్నారు. సోమవారం వరకు 15 రోజులు దీక్ష చేస్తున్న ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 9 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల సమస్య పరిష్కరించడంలో విఫలమైందని, సమస్యల పరిష్కారం కోసమే సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. వేతనం ఉద్యోగ భద్రత కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే అంగన్వాడీల ఉద్యమ రూపం ముందుకొచ్చిందన్నారు. కేంద్రం ఇచ్చిన కనీస 1500 రూపాయలు కూడా అంగన్వాడీలకు ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటూ అంగన్వాడీలను ఇబ్బందులకు చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అంగన్వాడీలకు ఇస్తున్న సౌకర్యాలు కూడా ఇవ్వడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని అంగన్వాడి ఉద్యోగులు ఆయాలు రోడ్డుపై నిరసన తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులకు పలు సంఘాల నాయకులు సంఘీభావం కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుల సరిత, చంద్రకళ, సుహాసిని, సరోజన, నిర్మల, ఉపేంద్ర, శ్రావణి, విమల తదితరులు పాల్గొన్నారు.

దీనధయాళ్ జీ స్ఫూర్తితో విశ్వ గురువు దిశగా భారత్ : పెదగాని సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన దీనధయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ నేతృత్వంలో మొదలైన పార్టీ ఇద్దరితో ప్రస్థానం ఆరంభించి నేడు పన్నెండు కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించింది అని తెలిపారు. ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతం పార్టీకి అందించిన దీనధయాళ్ ఉపాధ్యాయ జీవితం పార్టీ పురోభివృద్ధికి అంకితం చేసి తన ప్రాణాలను సైతం పార్టీ కోసం బలిదానం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దీనధయాళ్ జీ స్ఫూర్తితో విశ్వ గురువు దిశగా భారత్ ప్రయాణం కొనసాగుతోందన్నారు.ప్రదాని నరేంద్ర మోడీ దీనధయాళ్ జీ ఆశయ సాధనలో భాగంగా పేదల సంక్షేమం కోసం ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఆవాస్ యోజన పథకం కింద ఇండ్ల నిర్మాణం, జనధన్ యోజన క్రింద అందరికీ బ్యాంక్ ఖాతాలు, కౌశల్ వికాస యోజన క్రింద యువతకు నైపుణ్య శిక్షణ, ఉజాల యోజన క్రింద కరెంట్ కనెక్షన్లు, మహిళా సాధికారత, భ్రూణ హత్యల నివారణకు బేటీ బచావో బేటీ పడావో వంటి అనేక పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అని తెలిపారు.దేశం, ధర్మం, బీజేపీ కోసం తన జీవితం త్యాగం చేసిన ధీనధయాళ్ ఉపాధ్యాయ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, అసెంబ్లీ విస్తారక్ విజయ్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, సిహెచ్.విజయ్ కుమార్, జలగం రవి,నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, కొండ యాకన్న, గుండా సురేష్, సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు కదలిరండి : శ్రీనివాస్

నవతెలంగాణ-నరసింహులపేట



ఈనెల 30న హైదరాబాద్ ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్ష మండల ఆర్యవైశ్యులు అందరూ కదలి రావాలని ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఎం కేసీఆర్ ఆర్య వైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరుమతూ పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలను ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలోపే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 33 జిల్లాల్లోని అన్ని మండలాలు, పట్టణాల్లో వైశ్య కార్పొరేషన్ నిరసన దీక్షలను చేపడతామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఆర్యవైశ్యుల సత్తా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాసెట్టి ఉపేందర్, బొల్లం సోమేశ్వరరావు, మోహన్ రావు, సోమన్న, నారాయణ, ఉమ్మడి నాగన్న, మాశెట్టి వెంకన్న, కే.వేణు, ఎం.వేణు, శంకర్రావు, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆకేరు వాగులో పడి మత్స్య కార్మికుడు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని గూర్తురు గ్రామ శివారు ఆకేరువాగులో ఓ మత్స్య కార్మికుడు ప్రమాద వశాత్తు పడి సోమవారం మృతి చెందాడు. ఎస్ఐ జగదీష్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన పిల్లి చిన్న కుమార్ (37) రోజు వారీగా గ్రామ శివారు ప్రాంతమైన ఆకేరు వాగులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో జారీ పడడంతో పాటు వలలో చిక్కుకుని నీటిలో మునిగి మృతి చెందాడు. తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరులో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చిన్న వయస్సులోనే ప్రమాదవశాత్తూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

సర్పంచ్ భర్త శంకర్ నాయక్ మృతి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు సుజాత భర్త శంకర్ నాయక్ (47)సోమవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ నాయక్ తోటకు పురుగులు మందులు కొడుతున్న క్రమంలో బీపీ డౌన్ అయినట్లు తెలిపారు. స్పృహతప్పి పడిపోవడంతో ఆయనను హుటా హుటిన ఖమ్మం హాస్పిటల్ తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. శంకర్ నాయక్ మరణ వార్త లక్ష్మా తండా వాసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి తండావాసులకు తీరని లోటని, మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నట్లు తెలిపారు.కాగా మృతుని కుటుంబాన్ని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బీఆర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుగులోతు భరత్ కుమార్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు జర్పులా కాలు నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి రఘు, సర్పంచు సుజాతను పరామర్శించారు.శంకర్ నాయక్ మృతికి వారు ప్రగఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. శంకర్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ చైర్మన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పీటీసి శారదా రవీందర్, కౌన్సిలర్ కనకదుర్గ శ్రీనివాస్,కిషన్ నాయక్, పద్మశాలి సంఘం అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్ మాసబత్తిని సతీష్, లింగన్న, తుమ్మసత్యం, మార్కండేయ రమేష్, వీరాస్వామి, సత్యనారాయణ కో ఆప్షన్ సభ్యులు మక్సద్, లతీఫ్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.



బోనస్ డబ్బులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం



2016 నుండి 2022 వరకు తునికాకు సేకరించిన కూలీలకు రావాల్సిన బోనస్‌ను ఇటీవల ప్రభుత్వం విడుదల చేయగా ఆ బోనస్ డబ్బులను ఫారెస్ట్ అధికారులు, కల్లేదారులు కలిసి రాజేశారని, బోనస్ పంపిణీలో అవినీతికి పాల్పడ్డ అధికారులపైన, దళారీలపైన కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తునికాకు బోనస్ అవినీతి పై విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ ఆపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తునికాకు సేకరణ కూలీల వివరాలను రికార్డు చేసి ఫారెస్ట్ శాఖ భద్రపరిచే బాధ్యతను గాలికొదిలి వివరాలు తమ దగ్గర లేవనే పేరుతో కల్లేదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై ఆకు కోసిన వారికి రావాల్సిన బోనస్ డబ్బులను దారి మళ్లించి తమ అనుచరుల ఖాతాలో వేసుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. తునికాకు కూలీల వివరాల రికార్డు ఫారెస్టు శాఖవద్ద ఎలా మాయమౌతుందో వారే జవాబు చెప్పాలన్నారు. బోనస్ డబ్బులను వారికి కాకుండా కాజేయడం దుర్మార్గమన్నారు. బాలాజీపేటలో ప్రజలకు రావాల్సిన బోనస్ డబ్బులను ముగ్గురు కళ్ళేదారులు, ఫారెస్ట్ అధికారులు కుమ్మక్కై తమ అనుచరుల పేరుతో నాలుగు లక్షల రూపాయలు కాజేసారని ఆయన ఆరోపించారు. కూలీలు కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దీని పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, వాస్తవంగా ఆకు సేకరించిన కూలీలకు చెందాల్సిన బోనస్ డబ్బులను వెంటనే వారికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జంగాలపల్లి, భూపతిపేట, గంగారం, మట్టేవాడ తదితర చోట్ల ప్రత్యక్షంగా ఫారెస్టు అధికారులే బోనస్ డబ్బులను తమ అనుచరుల పేరుతో కాజేసారని, వారి పై ఇంత వరకు చర్య తీసుకోకపోవడంలో మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దీని పై సమగ్ర విచారణకు ఆదేశించాలని, తునికాకు సేకరించిన కూలీలకు న్యాయంగా రావాల్సిన బోనస్ డబ్బులను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్, ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే ఈ అవినీతిపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ భగవాన్ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మ, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పూనం చిన్న లింగన్న, రామగిరి బిక్షం, పాయం సమ్మన్న, నూతక్కి భూషణ్‌రావు, తునికాకు కూలీలు చెక్కల నాగమ్మ, ఎర్ర మళ్ళ వెంకన్న, నిమ్మరబోయిన వెంకటమ్మ, గుగులోత్ శంకర్, అల్లి ఎర్రమ్మ అల్లి కనకమ్మ దాసరి పద్మ, పగిడిపాల వినోద తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ చంద్రశేఖర్‌కు వినతి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోత్ సాయి కుమార్

నవతెలంగాణ-గూడూరు



గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించని ప్రిన్సిపల్, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని, గురుకులాల పోస్టింగ్‌లో అవకతవకలు జరిపిన ఆర్సిఓపై చర్యలు తీసుకోవాలని సోమవారం గూడూరు మండలం కేంద్రానికి విచ్చేసిన గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ చంద్రశేకర్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, అదేవిధంగా ఆర్సిఓ ఆఫీస్ పైనే ఉన్న మహిళా డిగ్రీ గురుకులంలో నాసిరకమైన భోజనం పెట్టడంతో విద్యార్థినిలు తిండి తినలేక పస్తులు వుంటున్నారని, ఆర్సిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న మహిళ డిగ్రీ గురుకులంలోనే నాసిరకమైన భోజనం పెడుతుంటే, మరి వివిధ గురుకులాల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు.కనీసం విద్యార్థి సంఘాలను, విశ్లేషకులను గురుకులాల్లో రానివ్వకుండా సమస్యలను లోపలే దాస్తున్నారని, బయట ఆ నోట ఈ నోట వినడమే తప్ప ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోయారు.అదేవిధంగా కేసముద్రం గిరిజన బాలికల గురుకుల ఆవరణలో తక్షణమే ప్రహరీ గోడ నిర్మించాలని, జిల్లాలో ఉన్న అన్ని గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించే దిశగా చూడాలని, స్థానికంగా ఉండని వార్డెన్‌లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాలు ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా గదుల లో లైట్లు, ఫ్యాన్లు, మౌలిక వసతులు కరువయ్యాయని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గూగులోతు సూర్య ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, మండల నాయకులు చరణ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తార్ పాష లేని లోటు పార్టీకి తీరనిది

ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి జే.సీతారామయ్య

నవతెలంగాణ-గూడూరు





ముక్తార్ పాషా లేని లోటు పార్టీకి తీరనిదని ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి జె.సీతారామయ్య అన్నారు. సోమవారం ఐఎఫ్టియు ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరు రాజమల్లు అధ్యక్షతన గూడూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ ముక్తార్ పాషా మూడవ వర్ధంతి సభ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జె.సీతారామయ్య మాట్లాడుతూ కామ్రేడ్ పాషా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీలో ప్రతిఘటన పోరాట పంథాను సజీవంగా నిర్మించడంలో ముఖ్యుడని, ప్రజాక్షేత్రంలో ధృఢంగా నిలబడిన విప్లవ కమ్యూనిస్టు నాయకుడిగా నిలదొక్కుకున్న వ్యక్తి అన్నారు.ఈ కామ్రేడ్ త్యాగాలను భవిష్యత్ తరాలు స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని ఎంకన్న, కాడబోయిన నరసయ్య, కొట్టెం అచ్చన్న, బూర్కా వెంకటయ్య, గజ్జి లింగన్న, రణధీర్, శ్రీశైలం, జీవన్, బుచ్చి రాములు, రామ్‌సింగ్, అడ్డూరి వెంకన్న, వజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : పెంకు కార్మికుల, హమాలీ, భవన నిర్మాణ తదితర అసంఘటిత కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన కార్మిక యోధుడు కామ్రేడ్ ముక్తార్ పాషా అని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషా 3వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాష చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సుదీర్ఘ పోరాటం చేశాడని ఆ క్రమంలోనే ఐఎఫ్‌టియు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడన్నారు. ముక్తార్ పాష నిర్వహించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే పెంకు,ఇటుక బట్టీల కార్మికులు మెరుగైన సౌకర్యాలు సాధించుకోగలిగారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తున్న ఈకాలంలో పాషా లేకపోవడం పూడ్చుకోలేని నష్టమన్నారు ఐఎఫ్‌టీయు పిలుపుమేరకు ఈనెల 24 నుండి 30 వరకు పాషా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బట్టు నాగేశ్వరరావు, నూకల లింగస్వామి, ఏసల్ల లింగస్వామి, కంచ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన హెచ్ఎంలు

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా రామ్మోహన్, పెద్ద నాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.జానకి సుమన సోమవారం పదోన్నతిలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి పెద్దనాగారం పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జానకి సుమన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు డి.సికిందర్ ఎం.రవి, బి.లచ్చూ ఓ.ఝూన్సీ, ఆర్.భాగ్యలక్ష్మి, బి.రాజు అభినందనలు తెలిపారు.



తాడిచెర్ల హైస్కూల్ జీహెచ్ఎంగా భాస్కర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల జీహెచ్ఎంగా మల్కా భాస్కర్ రావు నియమితులయ్యారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి గ్రామంలోని హైస్కూల్‌లో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో తాడిచెర్ల పాఠశాలకు పదోన్నతి మీద జీహెచ్ఎంగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య,మధ్యాహ్న భోజనం, ఉత్తీర్ణత వందశాతం లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని భాస్కర్‌రావు పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన బాస్కర్ రావుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే : డాక్టర్ శ్రావణి

నవతెలంగాణ-మల్హర్ రావు



మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని డాక్టర్ శ్రావణి అన్నారు. పరిశుభ్రత పచ్చదనంలో భాగంగా సోమవారం మండలం లోని కొయ్యూర్ విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులకు పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహ న కల్పించారు. ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. బయట దొరికే తిను పదార్థాలతో శరీరం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. అనంతరం పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంకె సుదర్శన్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేషమిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

ప్రణాళికబద్ధంగా పట్టణం అభివృద్ధి : ఎమ్మెల్యే గండ్ర

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రూ. 34కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రణాళిక బద్ధంగా భూపాలపల్లి పట్టణం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలో రూ.34కోట్లతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి అంబెద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా భూపాలపల్లి మున్సిపాలిటీనీ ఏర్పాటు జరిగిందని, మున్సిపాలిటీగా రూపాంతరం చెందే ప్రక్రియలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని స్థిరమైన స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత దినదినా అభివృద్ధి చెందుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భూపాలపల్లిలో ఇండోర్, ఔట్ డోర్ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న నీటి సమస్య పూర్తిగా నిర్మూలించుకుని ప్రతి వార్డులో మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందజేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసి అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. భూపాలపల్లి పట్టణంలో ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా, కులం, మతం తేడా లేకుండ అమలు అమలు చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి పట్టనానికి ఔటర్ రింగ్ రోడ్డు ముఖ్య మంత్రి కేసీఆర్ సహాయ సహకారాలతో ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు, ప్రస్తుతం భూ విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది వరకు భూపాలపల్లి పట్టణ వాసులకు ట్రాఫిక్ రహిత పట్టణంగా రూపం చెందుతుందని అన్నారు. భూపాలపల్లి అభివృద్ధిలో కీలక పాత్ర సింగరేణి బొగ్గు కార్మికుల కృషి ఉందని, సింగరేణి కార్మికులను ఇటీవలే కొంతమందిని డిస్మిస్ చేస్తే ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో పట్టణంలో రూ.102 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలను సిద్ధం చేశామని తెలిపారు. మేనిఫెస్టోలో లేని పథకాలను దేశంలో అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మనదని, అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని హక్కున చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



గిరిజన దర్బార్‌కు వినతుల వెల్లువ

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ కు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 24 దరఖాస్తులు వచ్చాయి. వాటిని స్వయంగా పరిశీలించిన పీఓ అంకిత్ వీలైనంత త్వరలో వినతుల సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. తాడ్వాయి మండలం ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన చేల బాబూరావు, ఆగాబోయిన శరత్ మిషన్ భగీరథ ద్వారా నీళ్ల రావడంలేదని కేవలం పైపులు పరిచి నీళ్లను గాలికి వదిలేసారని తెలిపారు. వెంకటాపురం మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కురుస చిన్న మల్లయ్య త్రీఫేస్ విద్యుత్ మంజూరు చేయాలని కోరాడు. ఇలా ఆయా మండలాల నుండి వచ్చిన వినతలను స్వయంగా పరిశీలించి శాఖల వారీగా వాటిని అధికారులకు ఇచ్చి సత్వరమే పనులను పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం ఈ ఈ హేమలత జీసీసీ డీఎం ప్రతాపరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఎస్ఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గణపాక సుధాకర్ ఎంపిక

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శిగా మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన గణపాక సుధాకర్ ఎంపికయ్యారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని సుధాకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క అధిక మెజారిటీతో గెలిపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఓటర్ నమోదుపై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఓటర్ నమోదు, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిం చడానికి తెలంగాణ సాంస్కృతిక సారధి రాగుల శంకర్ ఆధ్వర్యంలో చిన్న బోయినపల్లి షాపల్లి దొడ్ల గ్రామాల్లో సోమవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మార్త రవి, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, రేలా విజయకుమార్, తిరుపతి, సురేష్ కుమార్, రాజు, దీపక్, శోభ, శ్రీలత పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛతహి సేవ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య కేంద్రం ముందు బస్టాండ్‌లో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ అధ్యాపకులు నరేందర్, కరుణాకర్, భరత్ రెడ్డి రవి, జైపాల్ రమేష్, సబార్డినెట్ షబ్బీర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం అదే గ్రామానికి చెందిన దుర్గం దుర్గమ్మకి డయాలసిస్‌కి సంబంధించిన రూ.1,50,000 విలువైన ఎల్ఓసిని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కోసం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే ఆయన స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించారు. లబ్దిదారుకు ఆస్పత్రి సహాయకులు సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత పత్రం అందజేశారు.

ఆశాల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆశల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వల్ల ఆశా వర్కర్ల జీతాలు రూ.18 వేలు పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిం చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చే యాలని కోరారు. ఆరు నెలల పీఆర్సీ బకాయిలు ఇవ్వా లని, కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలలవి ఇవ్వాలని నా ణ్యమైన డ్రెస్సులు ఇవ్వాలని ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ పీహెచ్ఎస్ లీడర్లు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమారి, ఘన్‌పూర్ పీహెచ్‌సీ లీడర్ రమక్క,సఫియా, చెల్పూర్ పీహెచ్‌సీ లీడర్ మమతక్క, ఆజం నగర్ పీమెచ్‌సీ లీడర్ యాకుబ్బి పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి : సీఐటీయూ

మహదేవ్‌పూర్ : ఆశ వర్కర్లు డిమాండ్స్ పరిష్క రించాలని సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ డిమాండ్ చేశారు. కొద్దీ రోజుల నుంచి అనేక పోరాటాలను చేసిన ఆశలు సోమ వారం నుంచి సమ్మె బాట పట్టారు. కాళేశ్వరం, అంబట్ పల్లి పీహెచ్‌సీ ఆశలు మహాదేవపూర్ కేంద్రంలో సోమ వారం సమ్మెలో కూర్చు న్నారు. ప్రభుత్వం ఆదేశించిన అన్ని రకాల పనులు ఆశాలు చేస్తున్నారని, వెట్టిచాకిరికి గురవుతున్నారని అన్నారు. వారికి కేవలం రూ. 9, 750 పారితోషకం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటుతున్న త రుణంలో వచ్చే పారితోషికం సరిపోక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆశాలకు రూ. 18,000 పెంచి ఫిక్సిడ్ వేతనం ఇచ్చి వారి డిమాండ్లు నెర వేర్చా లని కోరారు. ఆశావర్కర్లు జరీనా, శైలజ, రుద్ర, మాధ వి, శైలజ, శ్రీలత, సుశీల, ప్రేమలత, సుజాత, సరస్వతి, సమ్మక్క, తిరుపతమ్మ, యశోద, స్వప్న, నిర్మల, మల్లేశ్వరి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఆశలకు ఫిక్స్ డ్ వేతనం 18వేలు ఇవ్వాలి




మహాముత్తారం : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించి, ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్ల మహాముత్తారం యూనియన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన పని భారం పెంచిందని, వారికి నిర్దిష్ట వేతనం రూ.18 వేలు ఇచ్చి ఇతర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గతంలో ఇచ్చినట్లు ఆశలకు ప్రతినెల ఒకటి లేదా, రెండవ తేదీలలో పారితోషికం చెల్లించాలని అన్నారు. టీబీ స్పుటమ్ డబ్బాలతో సేకరించే పనిని రద్దు చేయాలని, 32రకాల రిజిస్ట్రేషన్‌లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని వారు అన్నారు.

ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె ప్రారంభం





గోవిందరావుపేట : ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఆశా యూనియన్ మండల కార్యదర్శి కనక లక్ష్మి, చంద్రకళ పాల్గొని మాట్లాడారు. కనీస వేతనం రూ.18000 వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ఆశా కార్యకర్తలలు దేవతలు అని పొగిడిన పాలకులు కనీస వేతనం నిర్ణయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉంటే కనీస స్పందన రాకపోవడంతో సమ్మె చేస్తున్నామని తెలిపారు. నాయకులు ఆశాలుమాధవి, శ్యామల, కోమల, రాధిక,సరిత, సమత,అనిత, సుగుణ, పద్మ, జానకి, రజిత తదితరులు పాల్గొన్నారు.



కేటీపీపీలో దొంగతనం కేసులో ఏడీఈ రిమాండ్

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన రూ.కోటి రూపాయల దొంగతనం కేసులో ఎట్టకేలకు పోలీసులు కేటీపీపీలో పనిచేసే ఏడిఈ కిరణ్‌ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. మూడు నెలల క్రితం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం లోని స్టోర్ రూమ్ లో దాదాపు కోటి రూపాయల విలువచేసే పరికరాలు దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. కాగా జెన్కో క్యాం బాటం యాష్‌లో ఏడీఈగా పనిచేస్తున్న కిరణ్‌ను విచారించి రిమాండ్ చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. కేటీపీపీలో ఇంత పెద్ద ఎత్తున దొంగతనం జరగడంపై సీరియస్‌గా తీసుకున్న జెన్కో అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితం 60 మంది జెన్కో ఇంజినీర్లు, కిందిస్థాయి అధికారులు, ఆర్టిజన్ కార్మికులను పిలిపించి రాత్రి 11 గంటల వరకు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇంజినీరింగ్ వర్క్స్ కాంట్రాక్టర్‌ను రెండు రోజుల కింద రిమాండ్ చేయగా ప్రస్తుతం ఒక ఏడీఈని రిమాండ్ చేశారు. కాగా మరికొంతమంది ఏడీఈలు ఒకరిద్దరూ పెద్ద స్థాయి అధికారులు ఆర్టిజన్ కార్మికులను రిమాండ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కోటి రూపాయల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు.

ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ విభాగం నాయకులు

నవతెలంగాణ-గణపురం



పంచాయతీరాజ్‌శాఖ టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ విభాగం నాయకులు కే. కుమార స్వామి. డి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో 32 మంది ప్రాజెక్టు మేనేజర్ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామన్నారు. తమకు పే స్కేల్ ఇచ్చి జూనియర్ అసిస్టెంట్ హెూదా కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్లందరికి 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి పరిపాలన నిధుల కింద 10శాతం నిధులు కేటాయించాలన్నారు. జిల్లాస్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియమకం కింద ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కల్పించే అన్ని వసతులు తమకు కూడా కల్పించాలన్నారు. ఈ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచుల ఫోరం పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

మల్హర్‌రావు : పంచాయత్‌రాజ్‌శాఖ టెక్నికల్ వ్యవస్థలో 2015 నుండి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం పర్మినెంట్ చేయట్లేదని, కనీస వేతనాలు ఇవ్వడం లేదని రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 27 నుంచి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న మాదం చిరంజీవి, ముప్పిడోజు సుధీర్ కుమార్ పేర్కొన్నారు. చాలీ చాలని వేతనాలతో కొన్నేండ్లుగా విధులు నిర్వహించడం జరిగిందని,తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ విభాగం ఆదేశాల మేరకు మండల పరిషత్ అధ్యక్షులు చింతలపల్లి మలహల్ రావు, మండల పరిషత్ అభివద్ధి అధికారి జి. నర్సింహా మూర్తి,ఎంపిఓ విక్రమ్,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సిద్ధి లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శులకు నిరవధిక సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ఆహ్వానించిన జెడ్పీ చైర్మన్లు, పెద్దపల్లి ఎంపీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మంథని రాజా గృహలో మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జెడ్పీ చైర్మెన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షిని రాకేష్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంచినీళ్ల చంద్రయ్య, నీర్ల చిన్న వెంకటయ్య, నీర్ల పెద్ద పోచయ్య, నీర్ల చిన్న పోచయ్య, నీర్ల లచ్చయ్య సల్లం గట్టయ్య గోగుల చిన్న వెంకటయ్య, గోగుల రాజబాపు, గోగుల అశోక్ బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ సీనియర్ నాయకులు నీర్ల జీవన్ పాల్గొన్నారు.

నేడు ప్రజా ఆశీర్వాదయాత్ర : పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఎలా అందుతున్నాయనే అంశాలను తెలుసుకోవడానికి నేడు ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టినట్టు మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ సోమవారం విలేకర్లకు తెలిపారు. 9 మండలాల్లో ప్రతి ఓటరును కలవడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని నియోజకవర్గంలో 167 గ్రామాల్లో వివరించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మొదటి విడత 97 గ్రామాల్లో, రెండవ విడత 70 గ్రామాల్లో యాత్ర కొసాగుతుందని వివరించారు. మొదటి విడత అక్టోబర్ 15న మంథనిలో ముగియనున్నట్టు చెప్పారు. ప్రతిరోజూ 4 నుంచి 5 గ్రామాల్లో 20 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు మండల కేంద్రమైన తాడిచెర్ల నుంచి పెద్దతూండ్ల మీదుగా నాగులమ్మ, కొయ్యూర్, కొండంపేట క్రాస్ వరకు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. కానీ, మండల బీఆర్ఎస్ ద్వితీయ, తతీయ శ్రేణుల్లో ప్రజా ఆశీర్వాద పాదయాత్రపై ఎలాంటి హడావిడి, ఉత్సాహం లేకపోవడం గమనార్హం.



అంగన్‌వాడీల సమస్యలపై స్పందించాలి

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

నవతెలంగాణ-తాడ్వాయి

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క డిమాండ్ చేశారు. సోమవారం 15వ రోజు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో అంగన్వాడీలందరూ కలిసి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. 15 రోజులైనా ప్రభుత్వం స్పందించక పోవ డంతో ప్రభుత్వ తీరును మండిపడ్డారు. ఈ సందర్భంగా కె సమ్మక్క మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యోగులను బజారుకీడ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వాలు అంగన్‌వాడీలతో ఏండ్లుగా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మండల అధ్యక్షురాలు జమున, సరిత, రుక్మిణి, సుజాత, నిర్మల, మంజుల, ఆదిలక్ష్మి, ఆయాలు సమ్మక్క, రాజమ్మ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వర్కర్స్ బిల్లులు చెల్లించాలి

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మధ్యాహ్నం భోజన వర్కర్స్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మధ్యాహ్నం భోజన వర్కర్స్ పథకం యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొరిమి సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి పిల్లలకు భోజనం వండిపెట్టిన ఇప్పటివరకు వారికి బిల్లులు చెల్లించకపోవడం సరికాదన్నారు. ఇటీవల వారికి పెంచిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు పంపిణీ...

నవతెలంగాణ -తాడ్వాయి



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో మునిగిపోయి తీవ్ర నష్టం ఏర్పడిన మండలంలోని ఊరట్టం గ్రామంలో వరద బాధితులకు ఆక్సిస్ బ్యాంకు వారి సహాయం తో వృత్తి స్వచ్ఛంద సంస్థ వారు 105 కుటుంబం లకు, ప్రతి కుటుంబానికి సుమారు రూ.4వేల విలువ చేసే గృహ ఉపయోగ వస్తువులు వంట పాత్రలు, సోలార్ లైట్స్, డ్రమ్స్, టార్పాలిన్ లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంస్థ కోర్డినేటర్‌లు బాలు, గణేష్, గ్రామస్తులు చేర్ప చంద్రశేఖర్, చేర్ప రవీందర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం : కాంగ్రెస్

నవతెలంగాణ-గణపురం

నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిల్చిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 ఏళ్లలో ఒక నోటిఫికేషన్ ఇస్తే పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేని అసమర్థ స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. గ్రూప్ వన్ పరీక్ష రెండు సార్లు రద్దు కావడంతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారని, దీనికి కేసీఆర్ నిర్లక్ష్య, కుటుంబ పాలనే కారణమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తుందని తెలిపారు.

20 లీటర్ల గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

20లీటర్ల గుడుంబా పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మహదేవపూర్ మండల పరిధి ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్- మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కాని స్టేబుల్స్ ధనుంజయ్, తిరుపతి సోమవారం తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సీరోంచ తాలూకా నడికుడ గ్రామానికి చెందిన జనగాం రమణయ్య 20లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరిలించి రమణయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కారు పార్టీలో జోరుగా జోష్



అధినాయకత్వం ఆదేశాలతో ప్రతిపాదనలు

అభివద్ధి దిశగా నియోజకవర్గం

పాదయాత్రతో ప్రజల వద్దకు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గెలుపు లక్ష్యంగా మొదటి జాబితా అభ్యర్థులను ప్రకటించినప్పటి నుండి మంథని నియో జకవర్గంలో కారు పార్టీలో నయా జోష్ మొదలైంది. ముఖ్యమంత్రి ఇటీవల అభ్యర్థులను ప్రకటించిన విషయం విధితమే. మంథని అభ్యర్థిగా పుట్ట మధును ప్రకటించారు. దీంతో మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి మిగిలిన పనులకు వెంటనే ప్రతిపాదనలు పంపి అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో అధినాయకత్వం ఆదేశాలకనుగుణంగా ముందుకెళ్లా పార్టీ క్యాడర్‌లో జోష్ పెంచుతున్నారు. మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ పథకా లు, కార్యక్రమాల అమలులో అన్నింటా పార్టీ ఆదర్శంగా ఉంది. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకునేలా పార్టీ అధినాయకత్వం పక్కా ప్రణాళికల రచిస్తున్నది. మంథని అభ్యర్థి ప్రకటనతో పార్టీ క్యాడర్‌లో జోష్ పెరిగింది దీంతో నియోజకవర్గంలోని మండ లాల నాయకులను కలుపుకొని అంతా కలిసికట్టుగా పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని పుట్టమధు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు మరింత జోష్ నింపేలా నేటి నుండి ప్రజా ఆశీర్వాద యాత్రతో ప్రజల వద్దకు వెళుతున్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఈ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థులను సీఎం కేసీఆర్ ముందుగానే ప్రకటించడంతో వారంతా జనం మధ్యనే ఉంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా ఈ తొమ్మిదేండ్లు మీ మధ్యనే ఉన్నాం ఇప్పుడు కూడా మీ మధ్యనే ఉం టున్నాం మీరంతా నిండు మనస్సుతో దీవించి మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల వచ్చాయంటే ఎవరెవరో వస్తారు ఏమేమో చెబుతారు వారి మాటలు నమ్మవద్దు ఎన్నికలు అయిపోగానే వారు మళ్లీ కనిపించరు. ఈ ప్రాం తంలో గత నాలుగేళ్లలో తాము ఎంతో అభివృద్ధి చేశామని అంతా మీరు చూసారని మీకండ్ల ముందు జరిగిన అభివద్ధి, సం క్షేమ పథకాలను చూసి దీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

జెడ్పీ చైర్మన్ పుట్ట మధు నేతృత్వంలో నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి వివిధ స్థాయిలో ఉన్న నేతలంతా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఆయా పార్టీ నాయకుల తీరుకు నిరసనగా ఆయా నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. దీంతో మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధు గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.



గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ముద్దులగూడెం గ్రామ పరిధిలో అడవిలో గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై సోమవారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ కథనం ప్రకారం మొద్దులగూడెం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మొద్దులగూడెం శివారు లోని అడవి లో గాంధీనగర్ గ్రామానికి చెందిన కుంతావత్ సరిత గుడుంబా స్థావరం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తూ పట్టుబడింది. ఆమె నుండి 5 లీటర్ల గుడుంబాతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా తయారు చేసినా, అమ్మినా ఉపేక్షించేది లేదని చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పైసా.. పైసా.. పొదుపు చేసుకోండి

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన బ్యాంకింగ్ సేవలు ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత పై కళాజాత ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సర్పంచ్ మాట్లాడుతూ అటల్ పింఛన్ యోజన, జీవన యోజన, జీవన జ్యోతి, సురక్ష భీమా యోజన లాంటి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. 18-50 సంవత్సరాల వయస్సు గలవారు సంవత్సర ప్రీమియం రూ.436 చెల్లింపుతో ప్రమాద భీమా రూ. 25 లక్షలు పొందవచ్చని, సాధారణ మరణానికి రూ.2లక్షలు భీమా ఉంటుందని, రూ.20తో రూ.2లక్షల భీమా పొందవచ్చని అన్నారు. బ్యాంక్ లో ఖాతా ఉంటే సరిపోదని, సరిగ్గా నిర్వహిస్తూ ఉండాలని,అప్పుడే అనేక ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ల సేవలు మరింత విస్తృతం కావాల్సిన అవసరం ఉందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించాలని, దాని ద్వారా కలిగే అనేక లాభాలను బ్యాంక్ మేనేజర్ లక్ష్మారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కళా జాత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వినాయక నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అప్రమత్తతగా వ్యవహరించాలని అన్నారు. వినాయక ప్రతిమలను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విగ్రహాలు తీసుకొని నీటి లోతు వరకు ఎవరూ వెళ్లకూడదని అన్నారు. నిమజ్జనం రోజున వాహనాలపై డీజేలు ఉపయోగించడం నిషేధం అన్నారు. ఇతర మతాలకు గాని ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని రెచ్చగొట్టే పనులు చేయొద్దని పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు, తల్లిదండ్రులు చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని సూచించారు. జిల్లాలో ప్రశాంతంగా శోభయాత్ర నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులలతో పోలిసు అధికారులు సమావేశం నిర్వహించారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సంఘటన జరిగితే నిర్వాహకులు వెంటనే పోలీసులకు తెలపాలని అన్నారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏలాంటి వదంతులు, పుకార్లను నమ్మకూడదని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక పోలిస్‌స్టేషన్‌లో గాని, డయల్-100కు గాని సమాచారం అందించాలని కోరారు. ప్రశాంత వినాయక గణేష్ నిమజ్జనమే జిల్లా పోలిస్‌శాఖ అభిమతమని అన్నారు. శాంతియుత, ప్రశాంత వినాయక నిమజ్జోత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పి కోరారు.

బెగులూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

నవతలెంగాణ-మహాదేవ్‌పూర్



మండలంలోని బెగులూరు అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు బాలింతలకు అవగాహన కల్పించారు. పోషకాహార లోపంతో పిల్లలు రక్తహీనత బరువు తగ్గడం లాంటి అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. వీటి బారిన పడకుండా తల్లిపాలతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల కార్యక మాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సల్లపద్మ ఓదెలు యాదవ్, అంగన్వాడి టీచర్ సుజాత, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

67వ ఎసీఎఫ్ జోనల్‌స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎస్ఐ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం





విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరిక దారుఢ్యంతోపాటు మానసికొల్లోసానికి దోహదపడతాయని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ ఎస్ జీఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14,17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను సోమవారం స్థానిక ఎంపీటీసి మోటపోతుల శివశంకర్ గౌడ్‌తో కలిసి ఎస్‌జీఎఫ్ జెండాను ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని, నేటి ఓటమి రేపటి విజయానికి బాటలు వేస్తుందనే విషయాన్ని గమనించి విద్యార్థులు మనో ధైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఎంపీటీసి మోటపోతుల శివశంకర్‌గౌడ్ మాట్లాడుతూ చదువులో రాణించాలనే తపనతో చాలా మంది విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని, ఆ అపోహను పోగొట్టి ప్రతి ఒక్కరూ తమకు నైపుణ్యమున్న క్రీడల్లో రాణించాలన్నారు. జోనల్ పరిధిలో గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారని జోనల్ కన్వీనర్ చిర్ర రఘు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సరిత, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, ఇంచార్జీ హెచ్ఎం కుమారస్వామి, అమ్జద్ పాషా, రమేష్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి



పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సత్వరమే సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... రెండవ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత పరిశీలించేందుకు భారత ఎన్నికల కమిషన్ సభ్యులు అక్టోబర్ 3 నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి జిల్లా నిర్దేశిత నమూనాలో ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో తయారు చేసే జిల్లా ఎన్నికల సన్నద్ధత ప్రణాళికలో భాగంగా 6 ఓటర్ల కంటే అధికంగా ఉన్న ఇండ్ల ధృవీకరణ, ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల ధృవీకరణ, ఫోటో సిమిలర్ ఎంట్రీ తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వత వలస వెళ్ళిన ఓటర్ల ధృవీకరణ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఓటరు గుర్తింపు కార్డు పంపిణీ వివరాలు పేర్కోనాలని సూచించారు. 5 సంవత్సరాలుగా జిల్లా ఓటరు జాబితాలో జరుగుతున్న మార్పులు, నూతన ఓటరు నమోదు, ఓటర్, తొలగింపు తదితర వివరాలను జిల్లా ప్రణాళికలో పొందుపర్చాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ లో భాగంగా ఫారం 6, 7, 8 కింద వచ్చిన దరఖాస్తులు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గుర్తించి పోలింగ్ కేంద్రాల వివరాలు, వెబ్ క్యాస్టింగ్ కోసం గుర్తించి పోలింగ్ కేంద్రాల, మహిళా పోలింగ్ కేంద్రాల, ఈవిఎం వివిప్యాట్ లభ్యత, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు వివరాల ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరుల లభ్యత, అవసరమైన శిక్షణ అందించడం, పోస్టల్ బ్యాలెట్ వివరాలు, గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలో స్విప్ ఆక్టివిటీస్ నిర్వహణ, అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిశీలన, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో పోలిస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్రిటికల్, వలనరబుల్ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన రూపొందించాలని, అంతరాష్ట్ర సరిహద్దు సమన్వయం నిమిత్తం సమావేశం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో గత 5 సంవత్సరాలుగా ఓటరు జాబితా సవరణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల మినిట్స్ కాపీలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆర్డీవో రమాదేవి స్వీట్ నోడల్ అధికారి విజయలక్ష్మి సంభందిత అధికారులు పాల్గొన్నారు.

'పుట్ట' ప్రజా ఆశీర్వాదయాత్ర షురూ...

బారీ కన్వాయ్‌తో

ముత్తారం తరలిన బీఆర్ఎస్‌శ్రేణులు

నవతెలంగాణ-మహాదేవపూర్



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్టమధూకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర సోమవారం ప్రారంభం అయింది. మంథనిలోని రాజగృహ నుంచి బయలు దేరిన ఆయన ముందుగా రావులచెరువుకట్ట విశ్వబ్రాహ్మణ వీధి లోని హనుమాన్ ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంథనిలో ఏర్పాటు చేసిన మహనీయులు జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబే ద్కర్, స్వామి వివేకానంద, చాకలి ఐలమ్మ జగ్జీవన్‌రాం, ఆచార్య జయశంకర్‌సర్, దొడ్డి కొమురయ్య, బీపీ మండల్, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు ఎంపీ బొర్లకుంట వెంకటేష్‌నేత, రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుల స్ఫూర్తితో నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్రకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. మంథని నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులతో ముత్తారంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాదయాత్రకు బారీ కాన్వాయ్‌తో బయలు దేరారు. ముత్తారం మండల కేంద్రంలో ప్రజాఆశీర్వాద యాత్రను ప్రారంభించి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో 15రోజుల్లో 311 కిలోమీటర్లు కొనసాగించనున్నారు. ఆయన వెంట మంథని నియోజక వర్గం నుండి అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

ఐటీడీఏ ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించాలని, పంట భూముల్లో ఫారెస్ట్ అధికారులు చేపడుతున్న కందకాలను నిలిపివేయాలని కోరుతూ సోమవారం ములుగు జిల్లా మంగపేట, ఏటూరునాగారం మండలాల పరిది చింతకుంట తిమ్మాపురం, కన్నాయిగూడెం, లక్ష్మీ నరసింహపురం గ్రామాలకు చెందిన పోడు గిరిజనులు ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగా ఎర్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల వెంకన్న పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల తరబడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో భూములకు ఎలాంటి హక్కులు లేకుండా పోయాయని తెలిపారు. 1917లో వచ్చిన రెగ్యులేషన్ చట్టాన్ని కూడా అధికారులు తుంగలోతొక్కారని, ఆ చట్టాలను అమలు చేయాలన్నారు .సాగు భూముల కోసం ఇళ్ల స్థలాల కోసం వేలాది కుటుంబాలు అధికారుల చుట్టూ తిరుగుతున్నా లాభం లేకుండా పోతోందన్నారు. గిరిజన, ఇతర పేదలు వారి హక్కులకై పోరాడాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రకటించిన మూడు ఎకరాల భూ పంపిణీని అమలు చేయాలని అర్హులందరికీ గహలక్ష్మిపథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని,అర్హత కలిగిన పేదలందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనుల ఏజెన్సీచట్టాలను అమలు చేయాలన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ధనవంతుల చేతుల్లో ఉన్న 50, వేల ఎకరాలకు పైగా సాగుభూములను సాధించు కొని దక్కించుకున్నామన్నారు. ఎన్నికల తరుణంలో బూర్జువా పార్టీలు గతంలో ఇచ్చిన వాగ్దానాలనే తిరిగి చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని, వారి మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని అనానరు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు మొగిలిచర్ల వీరస్వామి, మార్గ వెంకన్న, పొన్నాల సమ్మయ్య, రామచందర్ ఈసం సరిత, ఆదిలక్ష్మి జబ్బువెంకటమ్మ, డీఎస్ఓ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్, నవోదయ సాంస్కృతిక సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ బాలకష్ణ రెండువేల మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేయాలి

భారత జాగృతి దివ్యాంగుల విభాగం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దివ్యాంగుల అభివద్ధికి కృషి చేయాలని భారత జాగృతి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...2016 వికలాంగుల చట్టం ప్రకారం అర్హులైన వికలాంగులకు దళిత బంధు, బీసీ బంధు డబుల్ బెడ్ రూమ్ గహలక్ష్మి తదితర పథకాల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ చేయాలని వికలాంగులకు ప్రత్యేక గీవెన్స్ సింగరేణి జెన్కో వంద పడకల ఆసుపత్రి ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖల్లో వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. వికలాంగుల మానసిక ఉల్లాసం కోసం, వారి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. కలెక్టర్ స్పందిస్తూ వికలాంగుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి వికలాంగుల సంఘం నాయకులు జిట్టబోయిన ప్రశాంత్, సాదా రఘు, ముదురుకోళ్ల నరసయ్య, జె సతీష్, రాజేశ్వరరావు, ఎం ప్రభాకర్ పి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కాటాపూర్‌ను మండలం గా ప్రకటించాలి


కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కోడి సతీష్‌కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి

కాటాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాటాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాటాపూర్ గ్రామానికి గంగారం, కాటాపూర్, దామర్వాయి, పంబాపూర్, నర్సాపూర్(పిఏ) అంకంపల్లి, బీరెల్లీ, రంగాపూర్ 8 గ్రామ పంచాయతీల తో పాటు ఇంకా పది గల అమ్లెట్ గ్రామాలు ఉన్నాయని, సరిహద్దు మండలాల నుంచి కొన్ని గ్రామాలను తీసుకొని కాటాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని పేర్కొన్నారు. కాటాపూర్‌కు అన్ని సౌకర్యాలతో పాటు, మండలానికి ఉండాల్సిన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ గ్రామ పంచాయతీల నుండి తాడ్వాయి మండలానికి వెళ్లడానికి ప్రజలు రైతులు విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇన్చార్జి మంత్రి పరిశీలించి, కాటాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరారు. లేదంటే అన్ని ప్రజా సంఘాలు, వివిధ పార్టీ నాయకులతో కలిసి అంచలంచలుగా ఉద్యమం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థిని పై బిట్స్ పాఠశాల ఉపాధ్యాయుడు దాడి...

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని బిట్స్ బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని హన్సికను పాఠశాల ఉపాధ్యా యుడు చితకబాదాడు. హన్సిక తండ్రి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... బిట్స్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని హన్సికపై పాఠశాల ఉపాధ్యాయుడు చితక బాధడంతో పాప హన్సికకు కంటి పై భాగంలో గాయం కాగా ఇంటికి వచ్చి విషయం తెలిపిందని ఈ క్రమంలో ఉపాధ్యాయున్ని అడిగితే తమకేమీ తెలియదని దాటేవేశారని, విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశామని తండ్రి రాజేందర్ తెలిపారు. బిట్స్ పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తమ దృష్టికి వచ్చిందని పాఠశాలలో అనుమతులు లేకుండా పుస్తకాలు కూడా విక్రయిస్తున్నారని పుస్తకాల గదిని సీజ్ చేసామని విద్యార్థినిపై దాడి ఘటనపై పూర్తి విచారణ జరిపి పాఠశాలపై,ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకుంటామని డీఈఓ ఎస్ రాంకుమార్ హామీ ఇచ్చినట్లు రాజేందర్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం సెప్టెంబర్ 26, 2023 www.navatelangana.com

వినాయకుని సన్నిధిలో మహా అన్నదానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో మారుతీనగర్ పాత గ్రామ పంచాయతీ అంగడి బజార్ ఆవరణలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాజర్ల చింటూ"పబ్బ రవి-సమత" వారు నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమాల్లో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, బోయిని సాంబయ్య ముదిరాజ్, గాజర్ల చింటూ గౌడ్,వీసం భరత్ రెడ్డి,సలువది సురేష్,వడ్ల యాదగిరి,మార్క సాయి, నగేష్, రాజా, రాజేష్, బబ్లు, రత్నం నవీన్, గౌతమ్,రాకేష్,వాజిత్,హఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పారితోషికాన్ని పెంచాలని సమ్మె చేపట్టిన ఆశాలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఆశ కార్యకర్తలకు ఇచ్చే పారితోషకాన్ని ప్రభుత్వం పెంచాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్ వద్ద సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు సమ్మెకు దిగారు. అనంతరం రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి సుమలతకు పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఆశా సంఘం నాయకురాలు సరితా మాట్లాడుతూ రూ.18 వేలు ఫిక్సుడు వేతనం ఇవ్వాలని, ఇతర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో అరుణ, కాశిక, మాధవి, స్వరూప, స్వప్న, విజయ, వినోద, నాగమణి, జయ, పల్లవి, సాంబలక్ష్మి, లావణ్య, సరిత, విజయ, రాణి, భవాని, భాగ్యలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం : బడే నాగజ్యోతి

జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి

నవతెలంగాణ- డెస్క్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించి నియోజకవర్గ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆధ్వ



ర్యంలో ఏర్పాటుచేసిన ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ములుగు మండల ఎన్నికల ఇన్‌చార్జి వై సతీష్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రిగా కేసిఆర్ మూడో సారి రాష్ట్రాన్ని పాలించడం తథ్యమని చెప్పారు. సీఎం కేసిఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అని కొనియాడారు. రైతుల అభ్యున్నతికి 24 గంటల ఉచిత కరెంట్ , రైతు బంధు, రైతు భీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు నియోజక వర్గంలో ప్రతి గడపకు చేరాయని అన్నారు. ఓట్లు అడిగే పూర్తి హక్కు బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఉందని తనను రానున్న ఎన్నికల్లో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సీనియర్ నాయకులు మల్క రమేష్, వినయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, ముడుతనపల్లి మోహన్, గొర్రె సమ్మయ్య, సర్పంచ్ పవన్ కుమార్, రూప్ సింగ్, రామన్, మహేష్, మధు, ఆత్మ చైర్మన్ చందా చక్రపాణి, ములుగు మండలంలోని గ్రామశాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



దళితులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్

నవతెలంగాణ- డెస్క్

దళితులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని కాటారం మండల పరిధి విద్యుత్ ఏఈ మేఘనాథ్‌కు సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, కేరళ, ఢిల్లీ, తమిళనాడులో దళితులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా దళితులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 342 ప్రకారం 101 ఉచిత కరెంటు ప్రభుత్వం ఇస్తుందని కానీ దళితులకు 101 కరెంట్ గురించి పూర్తి సమాచారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఉచిత కరెంటు గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి దళితులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళిత కుటుంబాల మీద కరెంటు అధికారుల వేధింపులు ఉండకుండా చూడాలని , బిల్లుల విషయంలో వారి కరెంట్ కనెక్షన్ కట్ చేయకుండా వారి కరెంటు సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించాలని అన్నారు.



కనీస వేతనం రూ.18000 చెల్లించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్

నవతెలంగాణ- డెస్క్

ఆశాల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం 18000 చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్ డిమాండ్ చేశారు. ఆశాల సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో భాగంగా కాటారం మండల కేంద్రంలోని స్థానిక ఆశల సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని, ప్రజలను అనేక రకాల చైతన్యవంతులు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన అనేక ట్రైనింగ్లలో ట్రైనింగ్ తీసుకున్నారని, రిజిస్టర్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ షుగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. ఒకవైపు పని భారం పెరగడం మరోవైపు నిత్యవసరదారులు పెరుగుతున్నాయని ఈ పరిస్థితుల్లో వచ్చే జీతాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలి, జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని అన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా అలివేన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెల బకాయిలకు వెంటనే చెల్లించాలని అన్నారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ ను వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని అన్నారు. ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం పోస్టులలో అర్హత ఉన్న ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డు, ప్రమాద బీమా, రిటర్మెంట్ బెనిఫిట్స్, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, పద్మ, రూపాదేవి, శైలజ, సంధ్య, వసంత, స్వరూప రాణి, సుజాత, అంజు, లత, లలిత తదితరులు పాల్గొన్నారు.



ఆశాల నిరవధిక సమ్మె ప్రారంభం

నవతెలంగాణ- డెస్క్

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరవధిక సమ్మె ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రారంభించారు. సమ్మెను ప్రారభం చేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు అనేక పని ఒత్తిడి తట్టుకొని నిత్యం సేవలు అందిచటం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా%శీ% అవార్డ్స్ పొందారు.కనీస వేతనం నిర్ణయం చేయాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం వహిస్తూ అందరిని రోడ్ల మీద పడివేశారు.కనీస వేతనం రూ.18000 వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని తెలియచేశారు.ప్రభుత్వము వెంటనే చర్చించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ఆశా కార్యకర్తలలు దేవతలు అని పొగిడిన పాలకులు కనీస వేతనం నిర్ణయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉంటే కనీస స్పందన రాకపోవడంతో సమ్మె చేస్తున్నామని తెలిపారు.ప్రజల ప్రాణాలు కాపాడిన మహిళ సైనికులు ఆశా కార్యకర్తలు.కంటి వెలుగు,లెప్రసీ, మలేరియా, టీబీ గుర్తింపు కార్యక్రమంలో అత్యున్నత పాత్ర వహించారు. కానీ వారికి బిల్లులు మంజూరు చెయ్యలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన రవి గౌడ్, ఆశాలు చుంచు మంజుల, రమాదేవి, రజిత, వజ్ర, సమ్మక్క, యశోద, కవిత, సరిత, ధనలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేత రైతుల భూములకు పట్టాలు చేయాలి

ములుగు మండల ఏజెన్సీ గ్రామాల గిరిజనేతర రైతుల ఐక్యవేదిక

నవతెలంగాణ- డెస్క్

ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేత రైతులకు సంబంధించిన భూములను పట్టాలు చేయాలని ములుగు మండల ఏజెన్సీ గ్రామాల గిరిజనేతర రైతుల ఐక్యవేదిక నాయకులు కోరారు. సోమవారం కాసిందేవి పేట్ రైతు వేదికలో ఐక్య వేదిక నాయకులు సమావేశమయ్యారు.ములుగు మండలం ఏజెన్సీ గ్రామాలైన కన్నయగూడెం, పంచోత్కుల పల్లె, కొత్తూరు ,రాయని గూడెం పెగడపల్లి, సర్వాపూర్. గ్రామాల్లో బీసీ, ఓసి, ఎస్సి, యస్టీ గ్రామాలకు చెందిన రైతులకు 1/70 యాక్ట్ తో ఏజెన్సీ గ్రామాల లోని రైతులకు పట్టాలు చేయడం లేదనీ, సుమారు 50 సంవత్సరాల నుంచి కాస్తులో ఉండి భూమి లేనట్లుగా ఉంటున్నమన్నారు. అయినా ఇప్పటివరకు ధరణిలో చేర్చలేదనీ, ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక రాజకీయ నాయకుల నిర్లక్ష్యమని అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా నష్టపోయిన బీసీ రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2014 సంవత్సరం నుండి ధరణి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు రైతులకు రైతు బంధు, క్రాప్ లోను,రుణమాఫీ వంటి లబ్దిని పొందలేకపోతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములను అమ్మడానికి, కొనడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు బాధ కంఠంతో తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు పట్టాలు ఇప్పించాలని రైతులు కోరారు.

పోషకాహారం పంపిణీ చేయాలి : మంత్రి

నవతెలంగాణ - డెస్క్

పోషణమాస ఉత్సవాలలో రక్త హీనతతో బాధ పడుతున్న గర్భిణిలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులను గుర్తించి పోషకాహారం పంపిణీ చేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో పోషణ మాస సందర్భంగా ఏర్పాట చేసిన 6 స్టాల్ లను మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవితతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గర్భిణులకు శ్రీమంతాలు, అలాగే పిల్ల తల్లులకు పోషకాహారం పంపిణీ చేశారు. మహిళలు ఏఏ వయసుల్లో ఏఏ పోషకాహారాలు తీసుకోవాలి, కౌమార దశలో ఏ పోషకాహారం తీసుకోవాలి, గర్భిణిగా ఉన్నప్పుడు ఏ పోషకాహారం తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రసవానంతరం ఎటువంటి ఆహారం తీసుకోవాలనే అంశాలతోపాటు తల్లిపాల ప్రత్యేకతను మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, జెడ్పీ చైర్‌పర్సన్ బడేనాగ జ్యోతి,



గ్రంథాలయ చైర్మెన్ గోవింద్ నాయక్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, అదనపు కలెక్టర్ ఇంఛార్జి లోకల్ బాడీ డిఎస్ వెంకన్న, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, జడ్పిటిసి హరిబాబు, జెడ్పి సీఈఓ ప్రసూన రాణీ, డిడబ్ల్యుఓ ప్రేమలత, జిల్లా అధికారులు, సీడీపీఓలు, ఏసీడీపీఓలు, సూపర్వైజర్లు , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ- డెస్క్

రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది నిరుపేదలకు కొత్తగా పెళ్లయిన కుటుంబాలకు కనీసం బియ్యం తీసుకోవడానికి అర్హత లేదని చౌక ధరల దుకాణం ద్వారా తీసుకోవడానికి రేషన్ కార్డును ప్రతి ఒక్క కుటుంబానికి వెంటనే మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. ములుగు జిల్లా ప్రజాసంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం గణేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరైన రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది పెళ్లైన కుటుంబాలకు 2019 నుండి ఇప్పటివరకు రేషన్ కార్డు మంజూరు చేయలేదని దానివల్ల అనేక కుటుంబాలు కనీసం బియ్యం తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలు రేషన్‌కార్డు ఉంటేనే ఇస్తామని లింకు పెట్టడం ద్వారా ఆయా కుటుంబాలు వివిధ సంక్షేమ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాల లాగా కనీస నిత్యావసర మౌలిక వస్తువులు బియ్యం గోదుమలు కిరోసిన్ ఉప్పు పప్పులు, చింతపండు తదితర వంట వస్తువులు రేషన్ కార్డు ద్వారా అందియాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ప్రజా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్ చంటి శివ బైరవ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె @15 వ రోజు

జాతీయ రహదారి పై మానవహారం చేపట్టి నిరసన

నవతెలంగాణ- డెస్క్

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం అమలు 26 వేల రూపాయలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగులో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజు సోమవారం కొనసాగింది. జాతీయ రహదారిపై మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్ మాట్లాడుతు అంగన్వాడీ హక్కుల ను కాలరాసే విధంగా, ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం



ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోక్ష రాణి, భాగ్య లక్ష్మి, విజయ, అనసూర్య, కల్పన, రాధిక, సన, మానస, బాణమ్మ, స్వరూప, అలివేలు, సుజాత, 50 మంది తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి : ఎస్సై ఎస్‌కె మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

గణేష్ నిమజ్జనంలో పోలీసుల నిబంధనలను సూచనలను తూచా తప్పకుండా పాటించాలని పస్రా పోలిస్‌స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో ప్రవీణ్, తహసిల్దార్ అల్లం రాజ్ కుమార్, ఎంపీఓ సాజిదా బేగంతో కలిసి ఎస్సై మస్తాన్ పాల్గొని మాట్లాడారు.

గణేష్ నిమజ్జనం కు సంబం ధించిన ఏర్పాట్లపై సర్పంచ్‌లతో చర్చించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా నిమజ్జనానికి రంగపూర్ వాగు,చల్వాయి గౌరారం చెరువులను ఉపయోగించుకోవాలని సూచించారు. రంగాపూర్ వాగు లో గోవిందరావుపేట, రంగాపూర్, దుంపెల్లిగూడెం, గాంధీనగర్,పాపయపల్లి, కోటగడ్డ, రాంనాగర్ గ్రామాలకు చెందిన వినాయకులను నిమజ్జనం చేసుకోవాలన్నారు. చాల్వాయ్ గౌరరం చెరువులో మచపూర్, పసర,మొట్లాగూడెం, ముత్తాపూర్, లక్ష్మిపురం, కర్లపల్లి,సోమలగడ్డ గ్రామాల్లోని వినాయకులను నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. విగ్రహాన్ని ఊరేగించే సమయం లో లౌడ్ స్పీకర్స్ ఉపయోగించటం, డీజే లు పెట్టటం, మందుగుండు సామగ్రి పేల్చటం వంటివి చేయొద్దన్నారు. ఊరేగింపు సమయం లో ఇతర కులాల, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయవద్దని అన్నారు. గణేష్ నిమజ్జనం చేసేటపుడు చిన్న పిల్లలను, మహిళలను చెరువు వద్దకు తీసుకవెళ్లకూడదన్నారు. నిమజ్జనానికి వెళ్ళేటప్పుడు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా వీలైనంత త్వరగా ఊరేగింపు పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్‌లకు అందరూ సహకరించాలని కోరారు.





రామాలయంలో ఘనంగా అన్నదానం

నవతెలంగాణ-ఏటూరునాగారం

వినాయకుడి నవరాత్రుల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు. అనంతరం బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు చేశారు. ఆయా వీధుల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలు వద్ద కమిటీ సభ్యులు అన్నదానాలను నిర్వహించారు. మంగళవారంతో వినాయకుడి నవరాత్రులు ముగిస్తుండడంతో ఆలయాల్లో, మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజ లు నిర్వహిస్తున్నారు. రామాలయంలో నిర్వహించిన అన్నదానంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మొడెం రమేష్, పోగుల లక్ష్మీనారాయణ, అలవాల శ్రీనివాస్ ,జగన్, నరేందర్, మహేష్ ,చల్ల శ్రీను, బాలోజీ బ్రహ్మం, గద్దం సతీష్ బాల్య ప్రసాద్, ఆనందం , సదానందం, చల్లా కష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడి హనుమాన్ టెంపుల్‌లో పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో గడి అనుమానం టెంపుల్ వద్ద వినాయకమండపం వద్ద సోమవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జీసిసి కార్యాలయం సమీపంలో వినాయక మండపం వద్ద మేనేజర్ హరిలాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు.

పస్రా రామాలయంలో హోమం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా రామాలయంలో సోమవారం గణపతి హోమం దిగ్విజయంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు నియమ నిష్ఠలతో హోమం నిర్వహించారు. కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, రమేష్, సమ్మిరెడ్డితోపాటు మిగతా సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

గడపగడపకు ఆరు హస్తం గ్యారెంటీల పరిశీలకుల నియామకం

నవతెలంగాణ - డెస్క్



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో గడప గడపకు 6 హస్తం గ్యారంటీల కార్యక్రమం ఈ నెల 29 నుంచి నిర్వహించేందుకు మండల పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకులఅశోక్ లు సోమవారం నియమించారు. మంగపేట మండలంకు ఇర్సవడ్ల వెంకన్న, జాడి రాంబాబు, ఏటూరునాగారం గుమ్మడి సోమన్న, పూజారి సురేందర్ బాబు,కన్నాయిగూడెం గుడ్ల దేవేందర్, కొమురం ధనలక్ష్మి, తాడ్వాయి మహమ్మద్ ఆయుబ్ ఖాన్, పి శ్యామ్ సుందర్ రెడ్డి, గోవిందరావు పేట బైరెడ్డి భగవాన్ రెడ్డి,రేగ కళ్యాణి, వెంకటాపూర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బొక్క సత్తిరెడ్డి, ములుగు మల్లాడి రాంరెడ్డి, బానోత్ రవిచందర్, కొత్తగూడచల్లా నారాయణరెడ్డి, బానోత్ రూప్‌సింగ్, గంగారాం సుంకర బోయిన మొగిళి, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావును నియమించారు.

దాన గుణాన్ని మించిన ధర్మం లేదు

బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

దాన గుణాన్ని మించిన ధర్మం మరోటి లేదని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి గాంధీనగర్ కాలనీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గాంధీనగర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దీకొండ భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గాంధీనగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలకు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దైవ కార్యంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన కాలనీవాసులకు రుణపడి ఉంటానన్నారు. సమాజంలో పెరుగుతున్న అసమానతలను రూపుమాపి అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని గణపతి దేవున్ని కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీసం సురెందర్‌రెడ్డి, రాజేశ్వరరావు, పిట్టల కుమారస్వామి, వల్లాల యాదగిరి, పెద్దమ్మ శ్రీనివాస్, గాంధీనగర్ కమిటీ సభ్యులు వల్లాల గణేష్ గౌడ్, ఆరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీనివాస్, శ్రీకాంత్, తంగేళ్లపల్లి రమేష్, పోరండ్ల వెంకటేశ్వర్లు, శ్రీధర్, గూడూరు ఐలయ్య, పవన్, ఎలిగేటి వెంకటేశ్వర్లు, యూత్ సభ్యులు కుంభాకర్ అరవింద్, నల్ల కిరణ్, కుంభార్కార్ ఓం ప్రకాష్, సాయికిరణ్, సాయి చరణ్, రాహుల్, అఖిల్, స్వాతిక్, తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతోనే సన్మార్గం :అడిషనల్ డీసీపీ సంజీవ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

దైవ చింతనతోనే మానవుడు సన్మార్గంలో నడవగలడని అడిషనల్ డీసీపీ సంజీవ్ అన్నారు. గ్రేటర్ 1వ డివిజన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ మార్గమే ధర్మమార్గమని ప్రతి ఒక్కరు దేవుడిపై భక్తి కలిగి సనాతన ధర్మ రక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు మూల దేవెందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్, చకిలం రాజేశ్వర్‌రావు, కిరణ్, సన్ని, ప్రవీణ్, రుత్విక్, తదితరులు పాల్గొన్నారు.

పల్లా అనురాగ్ యూనివర్సిటీ కి

లబ్ది చేకూరడం కోసం పనిచేస్తున్న వీసీ రమేష్

20వ రోజుకు చేరుకున్న విద్యార్థుల నిరాహార దీక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. తాటికొండ రమేష్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు ఇద్దరు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి లబ్ది చేకూరడం కోసం పని చేస్తున్నారని అనురాగ్ యూనివర్సిటీకి లాభం చేకూరడం కోసం ప్రభుత్వ యూనివర్సిటీ అయిన కాకతీయ యూనివర్సిటీ ని భ్రష్టు పట్టిస్తున్నారని అదే విధంగా న్యాక్ పనులలో పీ.హెచ్.డి కేటగిరి-2 అడ్మిషన్ లలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని వెంటనే గవర్నర్ స్పందించి వి.సి,రిజిస్ట్రార్ లను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 20 రోజు నిరాహార దీక్షలను పౌర స్పందన వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కారేటి శంకర్ రావు యాదవ్, ప్రధాన కార్యదర్శి నల్లేల రాజయ్య విద్యార్థులకు పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు.దీక్ష ముగించిన వారు పీపుల్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పోతునూరి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు గడ్డం రఘు సాయింత్రం విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమించారు.ఈ కార్యక్రమంలో పోలీసుల చేతిలో గాయపడిన భాదితులు మాచర్ల రాంబాబు, అంబాల కిరణ్,అంకిల్ల శంకర్,అరెగంటి నాగరాజు,మట్టెడ కుమార్ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ నాయకులు మెడ రంజిత్, గుగులోతు రాజు నాయక్, నిమ్మల రాజేష్, బొట్ల మనోహర్,ఎమ్.డి పాషా,కాయిత నాగరాజు,అజ్మీరా నేతాజీ,టి.రమేష్,పంజాల జగదీష్, ప్రశాంత్ గౌడ్, విజయ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ లో వరల్డ్ ఫార్మసీ సెలబ్రేషన్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నీరటి ప్రసాద్ ఆధ్వర్యంలోవరల్డ్ ఫార్మసిస్ట్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సెలబ్రేషన్‌లో డీన్ ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విలువలను కాపాడాలని నాన్ ఫార్మసిస్ట్ చేత మందులు అమ్మబడినచో వాళ్లకు సరైన నాలెడ్జి లేకపోవడం వలన డయోవాలుకు బదులుగా డయోనిల్ టాబ్లెట్లు ఇచ్చినచో తీవ్రమైన అనారోగ్య సమస్యలతో శరీరంలో గ్లూకోజ్ లెవెల్స్ తీవ్రంగా పడిపోయి ఆ పేషెంట్ కోమస్థితిలోనికి వెళ్లే ప్రమాదం ఉంది అని తెలిపారు .ఈ ఫార్మసిస్టు డే సందర్భంగా ప్రొఫెసర్ గాదె సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ను కచ్చితంగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆ బాధ్యత మీ పైనే ఉందని తెలిపారు.మనమందరము మొదట ఫార్మసిస్టులము అని మరియు మందులకు ఆయుషు ఇస్తున్నామని అన్నారు . డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి ఇండస్ట్రీలలో పనిచేసే ఎంప్లాయిస్ అందరి సర్టిఫికెట్స్ ని వారి కస్టడీలలో పెట్టుకోగలిగితే కొంతవరకు ఫార్మసీ విలువలు కాపాడిన వారవుతారు గవర్నమెంట్ డాక్టర్స్ మాదిరిగా ఫార్మసీ బోధన సిబ్బందికి ఫార్మసిస్ట్ సేవ చేసే అవకాశము తెలంగాణ ప్రభుత్వం కల్పించినచో విద్యార్థిని విద్యార్థులు



వారి గురువుల వద్ద నేర్చుకొని హెల్త్ కేర్ సిస్టంను మరింత పరిరక్షించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బాస్ చైర్మన్ డాక్టర్ స్వరూప రాణి ప్రొఫెసర్ జె .కష్ణవేణి . బి నాగరాజు డి.సాహిదా ,కాంట్రాక్టు లెక్చరర్స్ .ఎల్ సూర్యనారాయణ బి భాగ్య, ప్రియాంక, సుజాత ,సునీత , ఉష ఫార్మసీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి అచ్చయ్య , ప్రొఫెసర్ వి. కిషన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల దేవాలయం లో 8వ రోజు ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవములు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహెూత్సవములు భాగంగా 8వ రోజు ఉదయం మంగళ వాయిద్య సేవ తేదీ 25 9 2023 సోమవారం నాడు శివ ప్రీతికరమైన సోమవారం అయినందున ఉత్తిష్ఠ గణపతిని లక్ష్మీ గణపతి గా గణపతి మూల మంత్రములతో పంచామత నవరసములతో అభిషేకం నిర్వర్తించి లక్ష్మీ గణపతిగా అలంకరించి భక్తులకు శీఘ్ర కార్యసిద్ధి కలగాలని లక్ష్మీ కటాక్షం లభించాలని లక్ష్మీ అష్టోత్తర శతనామములతో పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు అనంతరం భక్తులకు దర్శనం కల్పించడం జరిగినది రుద్రేశ్వర స్వామికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం సామూహిక రుద్రాభిషేకం అనంతరం యాగశాలలో గణపతి నవగ్రహ రుద్రహెూమములు సుదర్శన హెూమము నిర్వర్తించడం జరిగినది భక్తులకు శత్రుసంహారం జరగాలని లోకక్షేమం కొరకు యాగం నిర్వర్తించడం జరిగింది ఆవు నెయ్యి తొమ్మిది రకాల నవధాన్యములు వరి పేలాలు చెరుకు గడలు సుగంధ ద్రవ్యములతో భక్తుల కార్యానికి ఉన్నత జరగాలని హెూమం నిర్వర్తించి అనంతరం ఉత్తిష్ఠ గణపతిని మంగళ వాయిద్యములతో మంగళ హారతుల మధ్య మయూర వాహనంపై వాహన సేవ నిర్వర్తించి ఊరేగింపుగా అలంకార్ రాజన్న దర్వాజా నుండి అనుమకొండ చౌరస్తా వరకు మహిళలు కోలాహలాల మధ్య జై బోలో గణేష్ మహరాజ్కీ అంటూ భక్తులు వాహన సేవ నిర్వర్తించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రఘుపతిరావు దంపతులు కట్ల రాజు వక్షాల చంద్రశేఖర్ పులి రజినీకాంత్ గండ్రాతి రాజు వడ్డే ప్రకాష్ మేక వెంకటేశ్వరరావు మంజుల సేవాసమితి ఆధ్వర్యంలో వాహన సేవ నిర్వర్తించడం జరిగినది అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వర్తించడం జరిగినది భక్తులు సోమవారం కావడంతో శివప్రసాదంగా అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి ప్రసాదాలు స్వీకరించారు సాయంకాల సమయంలో శ్రీ సిరిమల్ల చంద్ర ఆధ్వర్యంలో కూచిపూడి నత్యాలు నిర్వహించడం జరిగినది ఆలయకార్యనిర్వహణాధికారి కే వెంకటయ్య ఏర్పాటను పర్యవేక్షించారు.

చరిత్ర గతిని మార్చేది న్యాయవాదులే: ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్

నవతెలంగాణ-ధర్మసాగర్

చరిత్ర గతిని మార్చేది న్యాయవాదులేనని ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంక్రీజింగ్ డైవర్సిటీ బై ఇంక్రీజింగ్ ఆక్సెస్ సంస్థ మరియు జాతీయ న్యాయ శాస్త్ర విశ్వ విద్యాలయం (నల్సార్)హైదరాబాద్ ఆధ్వర్యంలో న్యాయ శాస్త్రము ఉన్నత విద్య ఉపాధి అవకాశాల పై అవగాహన సదస్సు ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ సెమినార్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ విముక్తి కోసం పోరాడి చరిత్ర గతిని మార్చిన మహనీయులందరు వత్తి రీత్యా న్యాయవాదులని అన్నారు.వివక్షతలు ,దోపిడీ లేని ఆధిపత్య పోకడలు లేని న్యాయవంతమైన సమాజ నిర్మాణంలో న్యాయశాస్త్ర విద్య కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశంలో మొదటి స్థానంలో ఉన్న నల్సార్ న్యాయ శాస్త్ర విద్యార్థులు కీర్తి సాత్విక ,జోషితలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఇంటర్ విద్యార్థులను కెరీర్ కోసం న్యాయశాస్త్ర విద్యపై ఆసక్తి పెంచే కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.నల్సార్ లాంటి జాతీయ యూనివర్సిటీలలో ప్రవేశం కోసం క్లాట్ ప్రవేశ పరీక్ష ఉంటుందని దీనిలో కరెంట్ అఫైర్స్ ,లీగల్ ఆప్టిట్యూడ్ ,జనరల్ ఇంగ్లీష్ లు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ న్యాయ శాఖా ఉద్యోగాలతో పాటు అన్ని ప్రవేట్ కార్పొరేట్ కంపెనీలు ,భీమా రంగాలలో ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.ప్రస్తుతం విస్తత ఉపాధి అవకాశాలు ,మంచి వేతనం ఉన్న రంగంగా న్యాయ శాస్త్రం ఉందని తెలిపారు.ఆసక్తి



గల విద్యార్థులకు తమ సంస్థ ద్వారా ఇంటర్ తో పాటే క్లాట్ పరీక్షకు ఉచిత శిక్షణ ,స్కాలర్ షిప్ అందిస్తామని తెలిపారు.బలమైన సంకల్పం ,సజన శీలత గల గ్రామీణ విద్యార్థులకు లా కోర్స్ అణువుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివత్తి చేశారు. అవగాహన కల్పించిన కీర్తి సాత్విక ,జోషిత లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ అధికారి జ్యోతి ,కస్తూర్బా హెడ్మాస్టర్ మాధవి ,అధ్యాపకులు కనకయ్య ,కరుణాకర్ ,బాబురావు ,రాములు ,వెంకట్ ,ప్రభాకర్ ,మంజుల ,గణేష్ ,అజమ్ ,గోపాలకష్ణ లతో వివిధ కళాశాలల పాఠశాలల నుండి 250మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-సుబేదారి

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కార్యక్రమం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్మల రామ్మూర్తి ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు జూలై నెల నుండి 3000 రూపాయల అందిస్తామని చెప్పి కార్మికుల డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం చర్చించి పరిష్కారం చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పినా, ఏ ఒక్కటి కూడా అమలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని, ఈ సమ్మెను అర్థం చేసుకొని వంట కార్మికుల దుర్భర జీవితాన్ని గమనించి వారి న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలని జక్కు రాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో డీహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంట కార్మికులు అప్పుల పాలై విద్యార్థులకు భోజనాన్ని అందిస్తూ.. ఆర్థిక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, విద్యార్థులకు భోజనం అందించే వంట కార్మికులు అమ్మలాగా భావించే వారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల సమ్మె చేసే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మాలోతు శంకర్ నాయక్, వైనాల విజయ, కవిత, ఇందిరా,లక్ష్మి, ఐలయ్యపద్మజనగాని లక్ష్మి, స్వరూప,తోకల రమ, అజ్మత్ బేగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నాయకులు వినతి పత్రం అందజేశారు.

దాడువాయి యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ దాడువాయి యూనియన్ నూతన కమిటీ సభ్యులు సోమవారం ఎన్నికల కమిటీ కన్వీనర్ నిమ్మని నాంపల్లి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్‌లోని దాడువాయి యూనియన్ కార్యాలయం లో జరిగిన ఈకార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా ఈటల దేవేం దర్ ఉపాధ్యక్షుడిగా బోనాల వీరన్న ప్రధాన కార్యదర్శిగా సోల రవి సహాయ కార్యదర్శిగా తూర్పాటి రామ్ కిషన్ కోశాధికారిగా రంగు రవీందర్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ రాహుల్ మార్కెట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఎన్నికల కమిటీ, గుమస్తాల సంఘం, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గ లోని తిలక్ రోడ్డులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలయ్య ఉమేష్ లు మాట్లాడుతూ పిల్లలకు విద్యార్థి దశ నుండే అమ్మ గురించి, దేశభక్తి, దేశ సంస్కృతి సాంప్రదాయాల గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రేపు (బుధవారం) బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు.

ఎంబీబీఎస్ స్ట్రే వేకెన్సీ నోటిఫికేషన్

నవతెలంగాణ-మట్టెవాడ

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లకు ఈ నెల 25వ తేదీన వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నేడు స్ట్రై వేకెన్సీ నోటిఫికేషన్ టిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లకు ఇప్పటికే మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయింది. కన్వీనర్ కోటాలో ఖాళీగ ఉన్న సీట్లను ఈ రౌండ్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ నెల 25న సాయంత్రం 4 గంటల నుంచి 26 వ తేదీన సాయంత్రం 4 గంటల వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలి. అర్హత, నిబంధనలు ఇతర సమాచార వివరాలకు www.knruhs.telangana.gov.in వెబ్ సైట్లో సంప్రదించాలని యూనివర్శిటీ వర్గాలు సూచించాయి.

గోపనపల్లిలో అభివృద్ధిపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గ్రామ ఇంచార్జులు బానోత్ సింగ్ లాల్, మాదుగుల రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష మరియు ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వంజ మహేష్ఉపసర్పంచ్ సూర అశోక్,గ్రామ పార్టీ అధ్యక్షులు సంపత్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, దేవాదాయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు, మాజీ సర్పంచ్ నాంపల్లి అశోక్, వార్డ్ మెంబర్లు రవీందర్ ,నరేష్, సదమ్మ, సీనియర్ నాయకులు బుంగ బాబు, వర్కాల కిరణ్, బాదా నర్సింగం, శ్రీధర్, దిలీప్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా హైట్రిక్‌కై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలోని మండపంలో కొలువుదీరిన గణపతి దేవుడికి చల్ల ధర్మారెడ్డి హైట్రిక్ సాధించాలని నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మెంబర్ కొక్కిరాల శ్రీధర్ రావు, ఊర తిరుపతి రావు, నాయినేని సంపత్ రావు, కొక్కిరాల ప్రకాష్ రావు, ఊర సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి కులసంఘాల మద్దతు



నవతెలంగాణ-పర్వతగిరి

నియోజకవర్గంలోని పలు సామాజిక వర్గాలవారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి మద్దతుగా నిలుస్తున్నారు. స్వయంగా ఆయనను కలిసి తమ మద్దతు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని పలు కుల సంఘాలు పర్వతగిరిలోని మంత్రి నివాసం లో ప్రత్యేకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యులు దయన్నకు మద్దతుగా నిలిచారు. మంత్రిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన గౌడసంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు మంత్రి దయన్నకు పర్వతగిరిలో స్వయంగా కలిసి తమ మద్దతు ప్రకటించారు. రాయపర్తి మండలంలోని కొత్తూరు ముదిరాజ్ సంఘం సభ్యులు సోమవారం పర్వతగిరిలో మంత్రిని స్వయంగా కలిసి తమ మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల బాధ్యులు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో....

పర్వతగిరి : మండల కేంద్రంలోని అల్లూరి యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ భక్తులతో పాటు స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, ఎంపీటీసీలు మాదుగుల రాజు, బొట్ల మహేంద్ర, యూత్ అధ్యక్షులు నాగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం : సీఐ





నవతెలంగాణ-నెక్కొండ

గణపతి నవరాత్రి వేడుకల్లో యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని నెక్కొండ సీఐ హతీరాం అన్నారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, ఉప సర్పంచ్ వీరభద్రం తదితరులతో కలిసి హనుమాన్ బజార్‌లోని శ్రీఆదర్శయూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. శ్రీ ఆదర్శ యూత్ సభ్యులు కొన్నేళ్లుగా నవరాత్రి వేడుకలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఆదర్శనీయమన్నారు. మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, శివకుమార్, బండారు చిన్న, శ్రీనాథ్ బిక్షపతి, సత్యం, రమేష్, ఏ కాంతం,శ్రీ ఆదర్శ యూత్ సభ్యులు రామారావు రాము, పొట్లపల్లి సురేష్, బొడ్డుపల్లి రాజు, కోడూరు నాగరాజు, రామారావు సంతోష్, పైండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ ఆఫీసులో సోమవారం సమ్మె నోటీసు ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జీవో ఎంఎస్ నెంబర్ 8 విడుదల చేసి సీఎం కేసీఆర్ 2022 మార్చి 15న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న జీతంపై అదనంగా 2000 పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ కార్మికులకు పెంచిన వేతనం ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులు నెలల తరబడి రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసిన పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్త మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యానీ వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ ప్రకారం పెట్టడం సాధ్యం కాదన్నారు. పాత మెనూ ప్రకారమే కొనసాగించాలని ఇతరపెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న కార్మికులందరూ సెప్టెంబర్ 28వ తేదీ నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాకమ్మ, రాణి, సరిత, ఉమారాణి, మైబా, మమత, పద్మ, అరుణ, లలిత, సుగుణమ్మ రాజమ్మ కమలమ్మ, షాహిన్, ఇందిరా, మమత, శ్రీలత, కోమల, కలమ్మలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

తమ సమస్యలు పరిష్కారం కోసం ఉన్నత అధికారులకు తెలిపాలని భీమదేవరపల్లి ఐసిడిఎస్ కార్యాలయానికి తాళం వేసి అధికారుల నిర్బంధించి మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్స్ అండ్ టీచర్ సిఐటియు నాయకులు నాంపల్లి శోభ, కర్ప్యూజ జమున, పెనాల శోభారాణిలు మాట్లాడుతూ గత 15రోజులుగా న్యాయబద్ధంగా సమ్మె చేస్తుంటే సెంటర్లో తాళాలు పగలగొట్టి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మానసిక ఆవేదనకు గురవుతున్నామని అన్నారు ప్రభుత్వం భేషరతుగా చర్చలకు పిలిచి పర్మినెంట్ చేస్తున్నామని తెలపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీచర్లు వాయిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దామెరలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కాగితాల శంకర హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలచుట్టుపక్కల, మండల అభివృద్ధి కార్యాలయం పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు చెత్తాచెదారంను అందరితో కలిసి శుభ్రం చేశారు, తదనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఏపీ ఓ శారద వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, దమ్మన్నపేట గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రఘుపతిరెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ

నవతెలంగాణ-కాశిబుగ్గ

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఏనుమాముల సీఐ మహేందర్ అన్నారు. సోమవారం 14వ డివిజన్ సుందరయ్యనగర్‌లో గణపతి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి సీఐ మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నిమజ్జన సమయంలో మహిళలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తూర్పాటి సారయ్య, బీఆరెస్ జిల్లా నాయకుడు గంద్రతి భాస్కర్, సుందరయ్యనగర్ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, నాయకులు ఎండి సలీం, గంద్రాతి నవీన్, అంబీర్ ప్రసాద్, శ్యాం సుందర్, సయ్యద్ అఫ్జల్, అజాం, రమేష్, నవీన్, సుధాకర్, వరలక్ష్మి, లలిత, సునీత, సంగీత, విజయ, సారిక, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌నగర్‌లో...

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఏనుమాముల సీఐ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ నగర్ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు పసలాది మల్లయ్య, నాయకులు కేతిరి రాజశేఖర్, మచ్చర్ల స్టాలిన్, రాపర్తి సతీష్, సరోజన, వనమాల, సరిత, వినమాల యూత్ సభ్యులు మనీశ్వర్, కార్తికేయ, సన్నీ, బబ్లు, మధు, సాత్విక్, బాలు, నరేందర్ పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేట హెచ్ఎంగా రవీందర్

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పల్‌రావుపేట జెడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎంగా కొండపర్తి రవీందర్ నియమితులయ్యారు. కాజీపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రవీందర్ పదోన్నతి పై అప్పల్‌రావుపేట హైస్కూల్ గెజిటెడ్ హెచ్ఎంగా నియమితులయ్యారు. ప్రస్తుతం హైస్కూల్ ఎఫ్ఏసీహెచ్ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రవణ్‌కుమార్ నుంచి రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, రవీంద్రనాథ్, భూలక్ష్మి, శ్యాంసుందర్, గోపాలరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, శ్రీనివాసచారి, నరేందర్, అంగన్ వాడీ టీచర్లు మహేశ్వరి ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

29న ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 29న ములుగు రోడ్,ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు.నెక్స్ సర్వీస్ కంపెనీ హంటర్‌రోడ్‌లో దాదాపు 25 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును. అభ్యర్థుల వయసు 18 నుండి 30 ఏళ్ళ గల నిరుద్యోగ యువత అర్హులు. ఐటిఐ, డిగ్రీ, బీ టెక్ మెకానికల్ ఇంజినీర్ అర్హులు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఉదయం 11 గంటలకు జరిగే జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు.వివరాలకు నెం. 9848895937 లో సంప్రదించాలన్నారు.